ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 90 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 6 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 90 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 6 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్... భారీ పెట్టుబడులే టార్గెట్

- రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి లోకేశ్ విదేశీ పర్యటన
- డిసెంబర్ 6 నుంచి 10 వరకు అమెరికా, కెనడాలో టూర్
- పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్న లోకేశ్
- కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ కు ఇది రెండో అమెరికా పర్యటన

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఆయన అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించనున్నారు.పర్యటనలో భాగంగా డిసెంబర్ 6న లోకేశ్ అమెరికాలోని డల్లాస్‌లో జరిగే తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 8, 9 తేదీల్లో శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. 10వ తేదీన కెనడాలోని టొరంటోలో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి.గత 18 నెలల కాలంలో పెట్టుబడుల సాధన కోసం లోకేశ్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న బ్రాండ్ ఇమేజ్, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరించడంలో ఈ పర్యటనలు విజయం సాధించాయి. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్)కు భారీగా పెట్టుబడులు తరలిరావడంలో

వివరాలు 2లో..





## భారత్, రష్యా మధ్య 2030 వరకు
## వాణిజ్య విస్తరణకు ఒప్పందం

- ద్వైపాక్షిక సహకారంపై మోదీ-పుతిన్ సంయుక్త ప్రకటన...
- 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం
- భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ
- యూరియా, షిప్పింగ్, ఆహార భద్రత రంగాల్లో కీలక అవగాహన ఒప్పందాలు
- ఇండియా నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరనున్న రష్యా

పెన్ పవర్ డెస్క్:భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యూహాత్మక బంధం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో

వివరాలు 2లో..

## కాలపరీక్షకు నిలిచిన స్నేహం: ప్రధాని మోదీ

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు అనేక చారిత్రక మైలురాళ్లను చేరుకుంటున్న తరుణంలో అధ్యక్షుడు పుతిన్ పర్యటన జరగడం సంతోషంగా ఉందన్నారు. "గత పదేళ్లలో ప్రపంచం ఎన్నో ఒడిదొడుకులను



వివరాలు 2లో..

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

- ప్రభుత్వ బడుల్లో 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వెల్లడి
- విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పథకం కింద పావలా వడ్డీకే రుణాలు
- మూడేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ
- విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్స్ సమ్మిట్



పెన్ పవర్ డెస్క్:ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులపై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ చూపే అవకాశం ఉందని, ప్రభుత్వ టీచర్లే ఉత్తమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగ్గా ఉందని, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ అందుబాటులో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 25 మందికి ఒకరే ఉన్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లా, భామినిలోని ఏపీ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన "మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0" కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ఉపాధ్యా యులను అవమానించింది, మద్యం షాపుల వద్ద డ్యూటీలు వేసింది. కానీ మా ప్రభుత్వం టీచర్లకు గౌరవం ఇస్తుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయులను నియమించాం. పారదర్శకంగా బదిలీలు చేపట్టాం. టీచర్లను గౌరవించే బాధ్యత మాది, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది," అని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

- చిలకలూరిపేటలో పేరెంట్-టీచర్స్ మీటింగ్‌కు హాజరైన పవన్ కల్యాణ్
- ఉపాధ్యాయులు దైవసమానులని, వారిని గౌరవించాలని సూచన
- ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి
- పాఠశాలకు 25 కంప్యూటర్లతో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ
- 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకంతో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్న పవన్

పెన్ పవర్ డెస్క్:"ఉపాధ్యాయులను చూస్తే ఒక్కోసారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుంటేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాంతంగా ఉంటుం దని తల్లిదండ్రులు అనుకుంటారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది పిల్లల అల్లరిని భరిస్తూ,

వివరాలు 2లో..

## గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ
- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం
- డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహణ
- దావోస్ సమ్మిట్ తరహాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు,

వివరాలు 2లో..



## పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై

వివరాలు 2లో..

## నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

- మెగా పీటీఎం వేదికగా విద్యారంగంపై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తల్లి త్యాగాన్ని గుర్తు చేసిన లోకేశ్
- పాఠశాలల నుంచి రాజకీయాలను పూర్తిగా దూరం చేశామని స్పష్టీకరణ
- విద్యా సంస్కరణల కోసం పవన్ కల్యాణ్ సలహాలు తీసుకుంటున్నామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:"మిమ్మల్ని చూస్తుంటే నా పాఠశాల రోజులు గుర్తొస్తున్నాయి. మాది క్లాసులో అల్లరి బ్యాచ్. మా టీచర్ ఎప్పుడూ అమ్మకు ఫిర్యాదు చేసేవారు. మా నాన్న నా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు (పీటీఎం) ఎప్పుడూ రాలేదు. కానీ, ఈ రోజు మీ పీటీఎంకు ఏకంగా ముఖ్యమంత్రే వచ్చారు. ఈ విషయంలో మీరంతా చాలా అదృష్టవంతులు" అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,

వివరాలు 2లో..




## దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు
### సుప్రీంకోర్టు సంచలన తీర్పు



- గుడి డబ్బును సహకార బ్యాంకుల కోసం వాడరాదని ఆదేశం
- కేరళ హైకోర్టు తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- ప్రజల నమ్మకాన్ని బ్యాంకులు చూరగొనాలని జస్టిస్ సూర్యకాంత్ హితవు

పెన్ పవర్ డెస్క్:దేవాలయాల ఆస్తులు, సంపదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పు వెలువరించింది. ఆలయాల సంపద దేవుడికే చెందుతుందని, దాన్ని సహకార బ్యాంకుల మనుగడ కోసం వినియోగించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ ప్లాన్ మార్చినట్లుందిగా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వంలో పదవులను యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. ఈసారి గతం కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సన్నద్ధమవుతున్నారు. అందుకే వరసగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. తనకున్న ఇమేజ్ తో పాటు పార్టీ బలగాన్ని కూడా పెంచుకుంటే నియోజకవర్గాలను వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో తీసుకుని ప్రభుత్వంలో బలంగా మారేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆయన వ్యవహారశైలితో కనపడుతుంది.

**తన పని తాను చేసుకుంటూ పోతూనే...**

మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉప ముఖ్యమంత్రిగా జిల్లాలతో పాటు జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో ఈసారి ఖచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి మొదలు పెడితే కానీ అప్పటికి అభ్యర్థులను ఖరారు చేయడంతో పాటు నమ్మకమైన నేతలు, క్యాడర్ మెచ్చిన లీడర్లు దొరకరు. అందుకోసం పవన్ కల్యాణ్ నియోజకవర్గాల వారీగా నివేదికలను తెప్పించుకుని తనకు సమయం దొరికినప్పుడల్లా వాటిని అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు మాత్రమే కాకుండా కోస్తా జిల్లాలు, రాయలసీమలోని చిత్తూరు జిల్లాలోనూ పాగా వేయాలని చూస్తున్నారు.

**విభేదాల పరిష్కారానికి...**

అందుకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని నిర్ణయించారు. అందుకే ముందుగా పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. ఇందుకోసం విభేదాలను పరిష్కరించడానికి పదకొండు మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారే విభేదాలను పరిష్కరించుకుని ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వంపై ఏమాత్రం వ్యతిరేకత ఉన్నా అది ప్రధాన పక్షమైన టీడీపీపై పడుతుందని, జనసేనపై తక్కువ ప్రభావం చూపుతుందని ఆయన అంచనా వేస్తున్నట్లుంది. అందుకే ఏ విషయంలోనూ పెద్దగా స్పందించకుండా తన శాఖల విషయంలోనే ఆయన ఎక్కువగా స్పందిస్తున్నారు. మరొకవైపు పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మరి 2029 ఎన్నికల నాటికి పవన్ వ్యూహం ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి.

# ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

- మొదటి పేజీ తరువాయి

వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశం)లో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు. మనం వారి చేత దెబ్బ కొట్టించుకోకుండా వినయంగా ఉంటే, వాళ్ళకి సగం బరువు తగ్గించినవాళ్లం అవుతాం. జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం" అని విద్యార్థులకు హితవు పలికారు.తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులదే కీలక స్థానమని, అలాంటి గురువులు దైవసమానులని కొనియాడారు. ఆడపిల్లలను కొంతవరకే చదివించి పెళ్లి చేసేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు వీడాలని సూచించారు. జుబేదా, రిహానా వంటి చిన్నారుల మేధస్సు దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలని కోరారు.

శారీరక దారుఢ్యానికి వ్యాయామం ఎంత అవసరమో, మానసిక దారుఢ్యానికి పుస్తకాలు చదవడం కూడా అంతే ముఖ్యమని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. Books are the training weights for your mind ఒక లక్షమంది మెదళ్లను కదిలించే శక్తి చదువుకు ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇటీవల పిఠాపురం స్కూల్‌లో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన

చిన్న గొడవను కొందరు రాజకీయ లబ్ధి కోసం కుల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమని స్పష్టం చేశారు.ఆడపిల్లలకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు కూడా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు గౌస్యను ప్రత్యేకంగా అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాదు, పాఠశాలకు గది నిండా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితిని తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**'కలలకు రెక్కలు'.. విదేశీ విద్యకు భరోసా**

రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత, విదేశీ విద్యకు దూరమవ్వకూడదనే లక్ష్యంతో 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం కింద విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని పావలా వడ్డీకే రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తమ ఆశయాలను చంపుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం దక్కేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు అభినందించారు.

**ఆవిష్కరణలకు పెద్దపీట.. ఇన్నోవేటర్స్ సమ్మిట్**

విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది జనవరిలో "స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్" నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఏడో తరగతి నుంచే విద్యార్థులను వినూత్నంగా ఆలోచించేలా తీర్చిదిద్దుతామని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వారి ప్రతిభను గుర్తించి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశం కల్పిస్తామని చెప్పారు.

భామిని మోడల్ స్కూల్‌లోని ల్యాబ్స్‌ను పరిశీలించిన ఆయన, 'క్లిక్కర్ టూల్' ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసే విధానాన్ని ప్రశంసించారు. 'స్కై, మౌంటెన్, స్టీమ్'గా విద్యార్థులను వర్గీకరించి, వారి బలాబలాలకు అనుగుణంగా బోధన చేయడం మంచి ఫలితాలనిస్తుందన్నారు.

**విలువలతో కూడిన విద్య.. సంపూర్ణ వికాసం**

చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం కోసం 'డొక్కా సీతమ్మ' పథకాన్ని, రాజకీయ రంగులు లేని స్టూడెంట్ కిట్లను అందిస్తున్నామని గుర్తుచేశారు. శనివారం 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం, మంత్రి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

- మొదటి పేజీ తరువాయి

ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా అన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా తాను తన కుమారుడు దేవాన్ష్ పీటీఎంకు తప్పకుండా వెళతానని తెలిపారు.తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలోని భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

**ఆయన తల్లి త్యాగం మరువలేనిది**

చదువు విలువను, తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా మంత్రి లోకేశ్ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని వివరించారు.

"ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న రోజుల్లో, సుబ్బమ్మ అనే తల్లి తన కొడుకుని ఎంతో కష్టపడి చదివించింది. ఒకసారి కొడుకు ఫీజు కోసం మూడు రూపాయలు కట్టాల్సి రాగా, ఆమె వద్ద డబ్బులు లేవు. తన పుట్టింటి వారు ఇచ్చిన పట్టుచీరను తాకట్టు పెట్టి ఆ ఫీజు కట్టింది. తల్లి పడిన ఆ కష్టాన్ని చూసిన కొడుకు పట్టుదలతో చదివి బారిస్టర్ అయ్యారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ వారిని ఎదిరించి నిలిచారు. స్వాతంత్ర్యం వచ్చాక సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన టంగుటూరి ప్రకాశం పంతులు గారు. తల్లిదండ్రుల త్యాగాల వల్లే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, వారి కలలను నిజం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని" లోకేశ్ విద్యార్థులకు హితవు పలికారు.

**పాఠశాలల్లో రాజకీయాలకు ఫుల్ స్టాప్**

విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా ప్రభుత్వ విధానం. అందుకే ఇప్పుడు ఏ పాఠశాలలోనూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లేదా నా ఫొటోలు కనిపించవు. పాఠశాల భవనాలకు పార్టీ రంగులు లేవు, రాజకీయ కార్యక్రమాలు లేవు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్, డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం, క్లిక్కర్ టెక్నాలజీ, పారదర్శక ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు.

**పవనన్న సలహాలు ఇస్తున్నారు**విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సలహాలు, సూచనలు ఇస్తున్నారని లోకేశ్ తెలిపారు. "పవనన్నతో స్కూళ్ల స్థితిగతులపై చర్చిస్తున్నాం. మేమంతా ఒక టీమ్‌గా పనిచేస్తున్నాం. మేం యువకులం, ఉత్సాహవంతులం. మేం మిసైల్స్ అయితే, మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జీపీఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలతో పాటు ఆటలు, యోగా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఏపీ ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం కీలక ఒప్పందాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 2030 వరకు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించేందుకు ఉద్దేశించిన ఒక సమగ్ర ఆర్థిక సహకార కార్యక్రమానికి ఇరువురు నేతలు ఆమోదం తెలిపారు. ఈ చారిత్రక భేటీ అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.

**అంబరాన్నంటే లక్ష్యాలు... కొత్త శిఖరాలకు వాణిజ్యం**

ఈ సమావేశంలో ఇరు దేశాలు అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. 2025 నాటికి పరస్పర పెట్టుబడులను 50 బిలియన్ డాలర్లకు, 2030 నాటికి వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఇంధనం నుంచి ఎరువుల వరకు... ఒప్పందాల వెల్లువ**

ఈ సమావేశంలో ఇరు దేశాల నేతల సమక్షంలో పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా, అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు పుతిన్ హామీ ఇచ్చారు. ఇది భారతదేశ ఇంధన భద్రతకు ఎంతో కీలకమైన భరోసా. అదేవిధంగా, ఎరువుల రంగంలో ఒక పెద్ద ముందడుగు పడింది. రష్యాకు చెందిన ప్రముఖ సంస్థ 'యురాల్‌కెమ్' తో భారతీయ కంపెనీలు కలిసి రష్యాలో ఒక యూరియా ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది ద్వైపాక్షిక పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన పరిణామం. దీనివల్ల భారత రైతాంగానికి ఎరువుల సరఫరా మెరుగుపడనుంది.

వీటితో పాటు ఆహార భద్రత, నౌకాయాన శిక్షణ, వైద్య శాస్త్రాలు, వినియోగదారుల రక్షణ, పోర్టులు, షిప్పింగ్ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు కూడా ఒప్పందాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూూ×%), రష్యాకు చెందిన వినియోగదారుల రక్షణ సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ఇరు దేశాల మధ్య ఆహార ఉత్పత్తుల వాణిజ్యానికి మరింత ఊతమిస్తుంది.

# మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్... భారీ పెట్టుబడులే టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

ఈ పర్యటనలు కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో లోకేశ్ అమెరికాలో పర్యటించడం ద్వారా గూగుల్ ను రాష్ట్రానికి రప్పించగలిగారు. ఈసారి కూడా లోకేశ్ భారీ పెట్టుబడులు సాధించుకువస్తారని కూటమి ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి

వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు

- మొదటి పేజీ తరువాయి

తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ అక్కడి సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కేరళ హైకోర్టు తీర్పులో ఎలాంటి పొరపాటు లేదని ధర్మాసనం అభిప్రాయపడింది.ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సహకార బ్యాంకులను కాపాడటానికి గుడి డబ్బును ఉపయోగిస్తారా? దేవుడి డబ్బు కేవలం ఆలయ ప్రయోజనాల కోసమే వాడాలి. అది బ్యాంకులకు ఆదాయ మార్గం కాకూడదు" అని ఆయన అన్నారు. కస్టమర్ల నుంచి డిపాజిట్లు రాబట్టుకోలేకపోవడం అనేది సహకార బ్యాంకుల సమస్య... అందుకు దేవుడి సొమ్మును వాడటం సరికాదని హితవు పలికారు.ప్రజల నుంచి నమ్మకాన్ని పొందడంలో బ్యాంకులు విఫలమైతే అది వాటి సమస్యేనని పేర్కొంటూ, సహకార బ్యాంకుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేవాలయాల డిపాజిట్లను తిరిగి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ కేరళ హైకోర్టు తీర్పును సమర్థించింది.

# కాలపరీక్షకు నిలిచిన స్నేహం: ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

చూసింది. ఈ గందరగోళం మధ్య కూడా భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది. దాదాపు 25 ఏళ్ల క్రితం, అధ్యక్షుడు పుతిన్ మన వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాది వేశారు" అని మోదీ గుర్తుచేశారు.అంతర్జాతీయంగానూ సహకారాన్ని విస్తరిస్తూ, భారత్ నేతృత్వంలో ఏర్పాటైన 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంలో చేరేందుకు రష్యా అంగీకరించింది. ఇది పర్యావరణ పరిరక్షణలో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనం. మొత్తంగా ఈ భేటీ, కేవలం రక్షణ, ఇంధనం వంటి సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా, ఆర్థిక, పారిశ్రామిక, పర్యావరణ రంగాల్లోనూ భారత్-రష్యా బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చేందుకు బలమైన పునాది వేసింది.

# పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు.ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు.పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

* గంగవరం ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గంగవరం ఎస్ఐ వెంకటేష్ సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక వై జంక్షన్ లో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న పదిమంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపద్దని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.




పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ధ్యేయం



* కార్యకర్తలకు అండగా ఎప్పుడు ఉండేది తెదేపానే
* ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి

**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:** గ్రామస్థాయి నుండి వెంటాడుతున్న ప్రతి సమస్య పరిస్కారం కొరకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి స్పష్టం చేసారు. రంపచోడవరంలో ఆమె క్యాంపు కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్ అధ్యక్షతన శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో తన దృష్టికి వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకూ వెంటనే పరిస్కారం అయ్యేలా చూస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలు ఉంటే ఆయా శాఖలకు సిఫార్సు చేసి త్వరగా పూర్తి అయ్యేలా చేసేలా చూస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే రహదారులు, గృహ నిర్మాణం బిల్లులు, కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు తదితర సమస్యలకు సంబంధించిన అర్జీలు రాగా వాటిని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కష్టం తనకు తెలుసునని వారికి అందరికీ సముచిత స్థానం వస్తుందని సూచించారు. కార్యకర్తలకు మంచి గుర్తింపు ఇచ్చేది మన తెదేపానే అని కొనియాడారు. కార్యకర్తలకు ఎలాంటి కష్టం ఉన్నా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టిలో పెట్టాలని కోరారు. ప్రతీకార్యకర్త ప్రభుత్వ కార్యాలయాల్లో మన్నన పొందేలా చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టిలో పెట్టాలని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని విజయం దంకా మోగించాలని కోరారు. అలాగే కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయము చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాబీ, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, సీతపల్లి బాపనమ్మ గుడి చైర్మన్ కుంజం బాపన్న దొర సీతపల్లి బాపనమ్మ తల్లి గుడి డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి కోసునాగన్న దొర, వీక నాగన్న దొర, దేవీ పట్నం మండల తెలుగు యువత నాయకులు జొన్నల శ్రీనివాస్ కుమార్, పుల్లంగి సర్పంచ్ వీరవల్లి జార్జ్ బాబు, ఏ ఎం సి డైరెక్టర్ జొన్నల రాంబాబు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో భవన నిర్మాణాలపై ఆకస్మిక తనిఖీలు

* భద్రతా ప్రమాణాలు తప్పనిసరి
* నిబంధనలు ఉల్లంఘించిన ఎంవీవీ బిల్డర్స్‌పై మంత్రి వాసంశెట్టి ఆగ్రహం

**రామచంద్రపురం/విశాఖపట్టణం, పెన్ పవర్, డిసెంబర్ 5:** భవన నిర్మాణ ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశించారు. విశాఖ నగర పరిధిలో జరుగుతున్న పలు నిర్మాణ స్థలాలను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి, కార్మికుల ప్రాణ సంరక్షణ, వారికి అవసరమైన కనీస సదుపాయాలు కల్పించడం నిర్మాణ సంస్థల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. మధురవాడలోని ఐకానికా గ్రాండే నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి, అక్కడ 300 మంది కార్మికులు పని చేస్తున్నప్పటికీ సరిపడా టాయిలెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికులందరికీ హెల్మెట్లు, మాస్కులు, బూట్లు, గ్లౌజులు తప్పనిసరిగా అందించాలని నిర్మాణ సంస్థకు ఆదేశించారు. తదుపరి వైశాఖి స్కైలాంజ్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, అక్కడ ఉన్న సదుపాయాలు సంతృప్తికరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఎంవీవీ బిల్డర్స్‌పై తీవ్ర ఆగ్రహం. బక్కన్నపాలెం రోడ్డులోని ఎంవీవీ జీవీ ది గ్రాండ్ నిర్మాణ స్థలానికి చేరుకున్న మంత్రి, అక్కడ నిబంధనలు భారీ స్థాయిలో ఉల్లంఘించబడుతున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 9.1 ఎకరాల్లో 1,900 ఇళ్ల నిర్మాణం జరుగుతున్నా కార్మికులకు హెల్మెట్లు, బూట్లు వంటి భద్రతా పరికరాలు లేకపోవడం, చుట్టూ బురద, పై ఫ్లోర్లలో ఎలాంటి సేఫ్టీ పరికరాలు లేకపోవడం, ప్రభుత్వానికి చెల్లించాల్సిన సెస్ ఛార్జీలు సంవత్స రాలుగా బకాయిగా ఉండటంవంటివి మంత్రి దృష్టికి వచ్చాయి. సుమారు రూ. 11 కోట్లు సెస్ బకాయిలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఎంవీవీ బిల్డర్స్ వాటిని ఇవ్వకపోవడం తీవ్రంగా తప్పుపట్టిన మంత్రి, వెంటనే నోటీసులు జారీ చేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పటికీ కనీస నిబంధనలు పాటించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. నగరంలోని అన్ని నిర్మాణ ప్రదేశాలపై తనిఖీలు మరింత కఠినతరం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ రామారావు, డిప్యూటీ కమిషనర్ సునీత, అసిస్టెంట్ కమిషనర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!

**కాకినాడ రూరల్ పెన్ పవర్, డిసెంబర్ 5:** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతోంది అని ఆయన కార్యాలయం ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన 33వ వారపు ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీగా హాజరై రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం, రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది వెంటనే స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించగా, వాటి పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు లక్ష్మణ మూర్తి తెలిపారు. మొత్తం 20 అర్జీలు అందగా, అందులో 7 అర్జీలపై వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కాకినాడ జిల్లా సమస్యలను రాజ్యసభలో ప్రస్తావిస్తూ, ప్రజల తరపున పోరాడుతున్నందుకు సానా సతీష్ బాబుకు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, కొండబాబు, కామెడీ దశరథ్, డిఆర్డిసి సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తర్లంపూడిలో పొలంబడి క్షేత్ర దినోత్సవం



రైతులకు ఎకరాకు రూ. 5,000-6,000 వరకు పెట్టుబడి ఆదా

**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 5:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తర్లంపూడి గ్రామంలో పొలంబడి క్షేత్ర దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 14 వారాలపాటు ప్రతి గురువారం సాగిన మేలైన యాజమాన్య పద్ధతుల పొలంబడి కార్యక్రమం ముగింపు సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రైతులు ఈ కార్యక్రమం ద్వారా పొందిన ప్రయోజనాలను వివరించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించినందున ఎకరాకు రూ. 5,000 నుంచి రూ. 6,000 వరకు పెట్టుబడి ఆదా అయ్యిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పొలంబడి పద్ధతి ప్రత్యేకత, దాని ద్వారా రైతులకు కలిగే లాభాలను రైతులే స్వయంగా వివరించారు. మారుతున్న ఆహారపు అలవాట్లను దృష్టిలో ఉంచుకునివ్యవసాయంలో ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి సహజ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయ అధికారి వి. అశోక్ సూచించారు. విస్తరణ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మామిడాడ ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి, ఏఈఓలు ప్రశాంత్, శ్రీనివాస్ వర్మ, రైతులు వీరబోయిన వెంకట్రావు, పెంకే అప్పారావు, కొండమూరి భద్రరావు, కొండమూరి నరేష్, వ్యవసాయ సహాయకుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నా
ఎస్టీలు,నాబిసీలు నా మైనార్టీలు అంటూ
ప్రసంగాల్లో ఊదర గొట్టిన వైకాపా నాయకులకు దెందులూరు
నియోజక వర్గం పెదపాడు మండల కేంద్రం పెదపాడు గ్రామంలో స్గాంఘిక సంక్షేమ
శాఖ బాలికల వసతి గృహ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలన్న ఆలోచన రాలేదు.తేదేపా ప్రభుత్వ
హాయాంలో శిలావస్థలో ఉన్న ఈ భవనానికి మరమ్మతులు చేసి బాలికల సౌకర్యార్థం అభివృద్ధి
చేపేందుకు పిధులు కేటాయించి మౌళిక వసతులు కల్పించారు.ప్రభుత్వం మారడంతో హాస్టల్ భవన
నిర్మాణం పనులు ముందుకు సాగలేదు.దీంతో విద్యార్థుల సంక్షేమం మూతబడింది.

# మూతపడిన వసతి గృహనికి మోక్షం ఎప్పుడో ?

**ఏలూరు డిసెంబర్ 5 పెన్‌పవర్ :** ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదపాడు సాంఘిక సంక్షేమ హస్టల్ వార్డెన్ కారు డ్రైవర్ హస్టల్ విద్యార్థులను పట్ల ఏడాకి క్రితం లైంగిక వేంపులకు పాల్పడడంతో విద్యార్థినుల తల్లి తండ్రుల ఆందోళన చేయడంతో వార్డెన్ కార్ డ్రైవర్‌పై పెదపాడు పోలీస్ స్టేషన్‌లో 107/2022లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అప్పటికే హస్టల్‌లో 30 మందికి పైగా విద్యార్థినులు ఉన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో విద్యార్థుల పట్ల వేదింపులకు పాల్పడడంతో తల్లి తండ్రులు విద్యార్థులను హస్టల్‌కు పంపకుండా ఇంటివద్దనుంచే పాఠశాలకు పంపేవారు. సాంఘిక సంక్షేమ శాఖ హస్టల్‌లో విద్యార్థుల పట్ల జరుగుతున్నాయని, సాంఘిక సంక్షమ శాఖ అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని, విద్యార్థు తల్లి తండ్రుల నుండి అప్పట్లో ఆరోపణలు వ్యక్త మయ్యాయి. వార్డెన్ హస్టల్ నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో విద్యార్థులు హస్టల్‌కు రావడానికి భయపడి ఇంటి వద్ద నుండే పాఠశాల విధ్యను విద్యాసంవత్సరం ముగింపు వరకు కొనసాగించారు. చేసేది లేక విద్యాసంత్సరం అనంతరం తమ పిల్లల భద్రత కోసం టిసిలు తీసుకుని వెళ్లి పోయారు. దీంతో హస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోక పోవడాన్ని, హస్టల్ వార్డెన్‌ను సాంఘిక సంక్షేమ శాఖ హస్టళ్లలో ఇన్చార్జిలు నిర్వహిస్తున్న హస్టల్ కు బలీ చేయకుండా, జిల్లా కార్యాలయంలో పోస్టింగ్ ఇవ్వడంపై ఆశాఖ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.



హస్టల్ భవనం శిదిలావస్థకు చేరిన తరుణంలో ఆవరణలోని జూనియర్ కళాశాల ఆవరణలోని పూర్వవిద్యార్థుల భవనంలో నిర్వహించేందుకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ప్రయత్నం విఫలమైంది. హస్టల్ నిర్వహణ సిబ్బం పట్ల కళాశాల అధికారులు విముఖత చూపారు. దీనిపై పెన్ పవర్ పెన్ పవర్ ప్రతినిధి సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎస్ డబ్ల్యు ను వివరణ కోరగా హస్టల్లో విద్యార్థులు లేకపోవడంతో నే హస్టల్ ను మూసివేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో శిధిలావస్థకు చేరిన హస్టల్ భవనాన్ని పొన్నం నిర్మించేందుకు సీఎం జగన్ ప్రభుత్వం ఇటువంటి చర్యలు చేపట్టలేదు, జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహణలో టిడిపి ప్రభుత్వ హయాంలో 154 హస్టల్స్ ఉండగా, ప్రస్తుతం 90 హస్టల్ లు పనిచేస్తున్నాయి. మిగిలిన 64 హస్టల్ లను హస్టల్ లను మూసి వేశారు. దీంతో నియోజక వర్గం పరిధిలోని నాలుగుమండలాలతో పాటు, ఇతర మండలాలకు చెందిన విద్యార్థులు సంక్షోభ బాట పట్టారు.

### సాంఘిక సంక్షేమ శాఖ డిఎస్డబ్ల్యుఓ వివరణ

విద్యార్థులు లేకనే హస్టల్ మూసివేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిఎస్డబ్ల్యు ఓ వై విశ్వమోహన్ రెడ్డి చెప్పారు.

### 1 టన్ను బియ్యానికి రెండేళ్లుగా సిబ్బంది కాపలా?

హస్టల్ మూసివేసే నాటికి హస్టల్లో టన్ను బియ్యం ఉన్నాయని. వాటిని తెరలించుకుపోకుండా ఒక మహిళా ఉద్యోగిని నియమించారు. బియ్యాన్ని తరలించడానికి సంబంధిత అధికారులను అనుమతి కోరామని డిడి వివరించారు. అనుమతులు రాకపోవడంతో బియ్యాన్ని రెండేళ్లుగా అక్కడే ఉంచారు. ఇప్పటికీ పాడుబడిన హస్టల్లో బియ్యం ఉన్నాయా? లేవా అన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై అధికారుల పరిశీలన కరవైంది.

# నారాయణపురం ఇళ్ల స్థలాల లేఅవుట్‌లో చెట్ల తొలగింపు ఎప్పుడు..?

**పెన్ పవర్, ఉంగుటూరు - నవంబర్ 05**

నారాయణపురం పేదల కోసం ఉంగుటూరులో భూసేకరణ చేసిన 204 మంది లబ్ధిదారుల ఇళ్ల స్థలాల లేఅవుట్‌లో తాటి, టేకు, జామాయిలు వంటి చెట్లను ఇప్పటివరకు తొలగించకపోవడంతో స్థలాల పంపిణీ నిలిచిపోయిందని నారాయణపురం ఎంపీటీసీ సభ్యుడు, మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు బండారు నాగ వెంకట సత్యనారాయణ (నాగరాజు) మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఎన్నిసార్లు సమావేశాల్లో ప్రస్తావించినా చెట్ల తొలగింపుపై స్పష్టమైన చర్య కనిపించకపోవడం వల్లే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ పోతురాజు మాట్లాడుతూ "అప్పటి నాయకులు కలప విలువ కంటే రెట్టింపు ధరలు నిర?యించడం వల్లే ప్రక్రియ ఆగిపోయింది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది" అని వివరించారు.

సమావేశంలో పలు అంశాలు చర్చించబడ్డాయి

నీలాద్రిపురం సమస్య:
ఇళ్లను నిర్మించుకున్న 50 మందికి బిల్లులు పడటం లేదని సర్పంచ్ చదలవాడ రాజేంద్రకుమార్ తెలిపారు. బిల్లులు పెట్టామని, త్వరలో మంజూరు అవుతాయని హౌసింగ్ ఏఈ చింతలపూడి సతీష్ స్పష్టం చేశారు.



* అడిగినా పరిష్కారం ఎందుకు లేదు..?
* ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు ఆవేదన
* ఉంగుటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మహిళలకు నాటు కోళ్లు యూనిట్లు:
మండలానికి 200 బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ యూనిట్లు మంజూరయ్యాయని వెలుగు ఏపీఎం ప్రభావతి చెప్పారు. ఒక్క యూనిట్‌కు పది కోళ్లు ఇస్తామని, మహిళలు ఇంటి వద్ద ఆదాయం పొందేందుకు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యా విభాగం అప్‌గ్రేడేషన్లు:
అడ్డుపల్లి, గోకవరం, చిన్నవెల్లమిల్లి ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10వ తరగతి క్లాసులు ప్రారంభమవుతాయని డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్రభారతి తెలిపారు.

ఆరోగ్య సూచనలు:
స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని చేబ్రోలు పీహెచ్సీ వైద్యాధికారి భూషణం సూచించారు.

సోలార్ విద్యుత్ కనెక్షన్లు:
సోలార్ కనెక్షన్ల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకునేలా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని గొల్లగూడెం అధికారులు సూచించారు.
సమావేశంలో మండలంలోని పలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి.

- తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల భవిష్యత్ కి ఒక చక్కని దిశా నిర్దేశం.
- ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మార్గ నిర్దేశంగా పిటిఎం దోహదపడుతుంది.
- ఆర్థిక కారణాలతో చదువుని కొనసాగించలేని వారికి "సరస్వతీ విద్యా నిధి"ద్వారా సహకారం..



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 05.** ఈ రోజు ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యా శాఖ వారి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో ప్రారంభించారు.
తొలుత మా తెలుగు తల్లికి మల్లెపూదండ ప్రార్థనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సాధించిన ప్రగతి, ఉత్తీర?త శాతం . తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాలను గత డిసెంబర్, జూలై నెలలో నిర్వహించుకోవడం జరిగిందని, ఇది మూడో విడతని తెలిపారు.
ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు పండుగ వాతావరణంలో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఒక నిర్దేశిత లక్ష్యంతో పిటిఎం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక దిశా నిర్దేశంగా దోహదపడుతుందన్నారు. ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారు, ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారు అనేది తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందన్నారు. తద్వారా విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడుతుందన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలు స్కూలు నుండి వచ్చిన తర్వాత ఏ విధంగా ఉంటున్నారు గమనించాలన్నారు. సమాజంలో తల్లి పాత్ర ఎంతో ముఖ్యమని, తల్లి జన్మనిస్తుందని, గురువు జ్ఞానాన్ని బోధిస్తారని, కావున విద్యార్థులు ఎల్లప్పుడు తల్లి, తండ్రి, గురువులకు క ృతజ్ఞులుగా ఉండాలన్నారు. పిల్లలు తల్లిదండ్రుల చెప్పిన మాట విని వారు చెప్పిన ప్రకారం నడుచుకోవాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువుపై ద ృష్టి పెట్టాలన్నారు. చెడు తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చినట్లు ఉన్నా, వెలుగులు నింపే జీవితకాలం ఆనందానికి దూరం కావాల్సి వస్తుందని ఇది ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. తల్లిదండ్రులు తాహతకు మించి అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏ యే సౌకర్యాలు కల్పిస్తున్నారో విద్యార్థులతో చెప్పించారు. తల్లిదండ్రులు, ఊరి పెద్దలు పాఠశాలల అభివ ృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అప్పుడే పాఠశాల అభివ ృద్ధి చెందుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు భిన్నంగా అసెస్మెంట్ బుక్స్, హెూలి స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను కూడా విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని తద్వారా విద్యార్థి చదువును కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుందన్నారు. ఇదే ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారని, ఏ విద్యార్థికి ఎలా బోధించాలో బాగా తెలుసునన్నారు. చదువులో రాణిస్తూ ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని వారికి సరస్వతి విద్యానిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహానికి వ్యతిరేకంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు, విద్యార్థులు లీప్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

## కొత్తపేటలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ -మంచి స్పందన



**కొత్తపేట, పెన్ పవర్, డిసెంబర్ 5:** కొత్తపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు వెల్లువెత్తారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావును ప్రత్యక్షంగా కలిసేందుకు, తమ సమస్యలను తెలియజేయడానికి భారీగా ప్రజలు హాజరయ్యారు. మొత్తం 238 వినతులు స్వీకరించబడాయి. ఎమ్మెల్యే సత్యానందరావు ప్రజలు వివరించిన ప్రతి సమస్యను ఓపికగా విని, వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై అక్కడికక్కడే నిర?యాలు తీసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశాలు చేస్తూ, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు జవాబుదారీతనంతో సేవ చేయాలని అధికారులను ఆయన సూచించారు. మండలాల్లో ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి ప్రతి మండల కేంద్రంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీనితో ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా చెప్పాలని కోరారు. కార్యక్రమంలో విభిన్న శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తుల రద్దీ

- ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు విరాళం అందించిన భక్తుడు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 5:** ఏడు వారాల వెంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తుల సందడి పెరిగింది. తెలుగు రాష్ట్రాలే కాదు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తండోపతండాలుగా ఆలయానికి తరలివస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున మేలుకొలుపు సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో అలంకరణోత్సవం, సుప్రభాత సేవ, ఐశ్వర్య లక్ష్మీ హోమం అర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అలాగే వసంత మండపంలో స్వామివారి అష్టోత్తర నిత్యకళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిడదవోలు మండలం పురుషోత్తపల్లి నివాసులు ముళ్లపూడి వెంకట సుబ్బారావు, లక్ష్మీ రజని, శివరామక ృష?, సాయి శ ృతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి రూ.5,00,001 విరాళం అందించారు. అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య వారికి ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## మండలము ఘనంగా మెగా పిటీఎం నిర్వహణ

**వై రామవరం, పెన్ పవర్ డిసెంబర్ 5 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం లో ఈ కార్యక్రమంలో నిర్వహించారని పలువురు తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. విద్యా కమిటీ చైర్మన్ లో బహుమతి ప్రధానం లో పాల్గొన్నారు. ఎంపీడీవో కే.బాపన్న దొర, మండల స్పెషల్ ఆఫీసర్ దేవానంద్, నీతి అయోగ్ ఏబీఎఫ్, ఎంఈఓ-2



వివిధ పాఠశాలలను సందర్శించి సంత ృప్తి వ్యక్తం చేశారు.

## పామ్ ఆయిల్ మొక్క ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 5:** మండలంలో సీతానగరం గ్రామంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కపిల్ శబరివల్ జనరల్ మేనేజర్ నోయిడా హాజరయ్యారు. ముందుగా పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ హెడ్ ప్లాంటేషన్ వి.పట్టాభిరామారెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో ఆయిల్ పామ్ మొక్కలు వేసుకోవడానికి అనువైన నేలలు చాలా ఉన్నాయన్నారు. ఇంపోర్టెడ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని మొక్కలు వేసుకొనే రైతులు మార్చి లోపు వేసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ పంట రైతుకు ఒక పాడి కుండ లాంటిదని ఒక్క సారి మొక్క నాటితే 30 సంవత్సరాలు రైతుకు ఆదాయం ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి ఎ.శ్రీవల్లి మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ విస్తరణ పథకం ద్వారా మొక్కలు 100 శాతం పూర్తి సబ్సిడీ పై ఇస్తారన్నారు. మొక్కల నిర్వహణకు ఒక హెక్టారుకు రూ.5250, అంతర సాగుకు 2 హెక్టర్ల వరకు రూ.10500, సుమారుగా రూ.71వేలు నాలుగు సంవత్సరాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏడు సంవత్సరాలు పై బడిన తోటలో కోతో అంతర పంటకు 1 హెక్టారుకు రూ.30వేలు సబ్సిడీ అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎమ్ ఎ.ఎస్. ప్రకాష్, రవీంద్ర, పతంజలి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 05.** శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం నిర్మాణం చేసి అమ్మవారిపై ఉన్న భక్తి శ్రద్ధలను భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు చూపారని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం సత్యవతి నగర్ వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 33వ వార్షికోత్సవ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి పై ఉన్న భక్తిని చాటి చెప్పేందుకు గత పది సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందించి గుడి నిర్మాణాన్ని పూర్తి చేసినందుకు కమిటీ సభ్యులు కాళ్ల గోపీక ృష?, యాదల శివాజీ, బొర్రా మురళీధర్ తదితర సభ్యుల్ని ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. దాతలు మరియు భక్తుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆయన కోరారు.

## విద్యార్థుల ప్రతిభ మెరిసిన ర్యాలి హైస్కూల్ మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం


- డొక్కా సీతమ్మ భోజన పథకంతో ప్రత్యేకత సాధించిన ర్యాలి స్కూల్ మెగా మీట్



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ డిసెంబర్ 5:** ఆత్రేయపురం మండలం ర్యాలి హైస్కూల్లో శుక్రవారం మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. తల్లిదండ్రులను విద్యార్థులు పూలరేకుల జల్లులతో ఆహ్వానించారు. తర్వాత విద్యార్థుల విద్యా ప్రగతి గురించి ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల సమావేశంలో చర్చించారు.
సైన్స్ టీచర్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, ఆర్ట్స్ ఁ క్రాఫ్ట్ ప్రదర్శనలు తల్లిదండ్రుల్ని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అందరూ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాఠశాల నివేదిక, విద్యార్థుల పురోగతి, ఈ ఏడాది అమలులోకి వచ్చిన నూతన విద్యా కార్యక్రమాలను వివరించారు. ఆ తర్వాత డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులు కలిసి భోజనం చేశారు. మెనూపై అదనపు వంటకాలు జోడించడంతో కార్యక్రమం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా హాజరైన మండల వ్యవసాయాధికారి పట్టాభిరామయ్య, ర్యాలి పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ సాయి కిరణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగసత్యవేణి, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన డిప్యూటీ ఎంపీడీవోలకు ఘన సత్కారం

**పెన్ పవర్, ఉంగుటూరు, నవంబర్ 05:** ఉంగుటూరు మండలంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన త్రిరాజు వెంకట నర్సింహరాజు, షరీఫ్, రంగనాయకమ్మ, కె. ఫణీంద్రనాథ్‌తో పాటు ఇతర మండలాలకు చెందిన డీఎల్ ఎంపీడీవోలు టి. ముత్యయ్య, గెద్దం రమేష్ బాబులను మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ ఫ్లోర్ లీడర్ భూంబర్ మండల అధ్యక్షుడు బందారు నాగ వెంకట సత్యనారాయణ (నాగరాజు), పలు గ్రామాల సర్పంచులు, కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు నేత విజయకుమార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
పదోన్నతి పొందిన అధికారుల సేవాభావాన్ని ప్రశంసించిన



ఎంపీపీ శ్రీలక్ష్మి, తమ కొత్త బాధ్యతల్లో మరింత అంకితభావంతో పనిచేసి ప్రజల ఆదరణను అందుకోవాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల పురోగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు



**పెన్ పవర్, ఉంగుటూరు – నవంబర్ 05:** విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ప్రధానమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నారాయణపురం మహాత్మా గాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెజగం శ్రీనివాసు అధ్యక్షత వహించారు.
విద్యారంగంలో నాణ్యతా పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిపుణులైన అధ్యాపకులతో బోధనతో పాటు విద్యా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల అభివ ృద్ధికి ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల సమన్వయం అవసరమని ఆయన సూచించారు.
తరువాత ఎమ్మెల్యే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచి దిద్ద అలకనంద, డిప్యూటీ ఎంపీడీవోలు ముత్తయ్య, గెద్దం రమేష్‌బాబు, కళాశాల అభివ ృద్ధి కమిటీ నాయకులు ఈపూరి సత్యనారాయణ, బొమ్మిడి అప్పారావు, సాగిరాజు జానకిరామరాజు, వేగేశ్న రంగరాజు, విశ్రాంత పీడీ అదిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.
మండలంలోని హై స్కూల్స్, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో మెగా పీటీఎం కార్యక్రమాలు నిర్వహించగా, డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్రభారతి, విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వంనిర యానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు


- వై.యస్.ఆర్.సి.పి.మండలకమిటీనాయకులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.5:** మండలంలోని వి.ఆర్.పురం వై.యస్.ఆర్.సి.పి. పార్టీమండలకమిటీఆధ్వర్యంలోకోటి సంతకాలసే కరణకార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్,రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవే టీకరణచేయాలని చూస్తుందని,కూటమిప్రభుత్వ నిర?యానికివ్యతిరేకంగా రేఖపల్లి గ్రామపంచాయతీ లోకోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈకార్యక్రమాన్నిఉద్దే శించి,వైఎస్ఆర్ కాంగ్రెస్, పార్టీమండలఅధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు మాట్లా డుతూ వైద్యం,విద్యను పేద విద్యార్థులకు దూరంచేయా లని,కూటమిప్రభుత్వం కుట్ర పన్నుతుందని,ప్రభుత్వ నిర?యానికి వ్యతిరేకంగాప్రజల్లోకి వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ సంతకాల కార్యక్రమం చేయడం జరుగుతుం దని,వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంతమ నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలనిలేని పక్షంలోప్రజాగ్రహానికి గురికాక తప్పదని,వారన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,ఆర్టి.ఐ. విభాగంజిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ,జిల్లాఅధికార ప్రతి నిధిచిక్కాల బాలక ృష?,మండల నాయకులు కాపారపు ఉమామ హేశ్వరరావు,చీమల కాంతారావు,యూత్, నాయకులుమ్మెడెంనరేష్,ముత్యాల జయరాజు,సోడి చిరంజీవి,రేపు పోసి,రేఖపల్లి అంబేద్కర్ కాలనీ యూత్ సభ్యులు మాచర్ల రిషి,పెరుమల వేణు,మేడిపల్లి ముత్యాలరావు,పలివెల నాగేశ్వరరావు,మాచర్ల వెంగళరావు. తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ వారి దేవాలయాల అభివృద్ధికి కమిటీ ప్రజలందరూ సహకరించాలి...

* రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 05.** విశాఖపట్నం అమ్మవారి ఆలయం మాదిరిగా శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం నిర్మాణం చేసి అమ్మవారిపై ఉన్న భక్తి శ్రద్ధలను భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు చూపారని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఉదయం సత్యవతి నగర్ వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 33వ వార్షికోత్సవ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా
బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులు అమ్మవారి పై ఉన్న భక్తిని చాటి చెప్పేందుకు గత పది సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందించి గుడి నిర్మాణాన్ని పూర్తి చేసినందుకు కమిటీ సభ్యులు కాళ్ల గోపిక ృష?, యాదల శివాజీ, బొర్రా మురళీధర్ తదితర సభ్యుల్ని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దాతలు మరియు భక్తుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆయన కోరారు.

# భూమాత రక్షణతో ప్రపంచ నేల దినోత్సవం.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 5:** కె గంగవరం మండలంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు 22 రైతు సేవ కేంద్రాల్లో ప్రపంచ నేల దినోత్సవాన్ని భూమాత రక్షణ కార్యక్రమంగా నిర్వహించారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు.దంగేరు-1 రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రపురం సహాయ సంచాలకులు బి.నాగ కుమార్ మాట్లాడుతూ భూమి మనిషి ఆకలి తీర్చే ఆధారం అని, అయితే అధికంగా ప్లాస్టిక్, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో నేల కాలుష్యానికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భూమిని రక్షించడం ద్వారా భవితరాలకు ఆరోగ్యకరమైన నేలు, ఆరోగ్యమయమైన జీవనాన్ని అందించేందుకు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏవో సద్గురుమూర్తి మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకొని అవసరం మేరకే ఎరువులను వినియోగించాలని సూచించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పిశెట్టి వెంకట రమణ,ఉపసర్పంచ్ దాట్ల రామక ృష్?,కూటమి నాయకులుభ్యమూర్తి,వీపిఏ క ృష్? తేజ,పావని,సత్యనారాయణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.౦

# వీరవరం పంచాయతీని సందర్శించిన అడ్డతీగల ఎంపీడీవో కుమార్..



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్05:** శుక్రవారం అడ్డతీగల మండలం వీరవరం గ్రామం పంచాయతీని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. వీరవరం గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు . గ్రామంలో ఉన్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ను ప్రతి ఇంటిని సందర్శించి, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా సేకరించి, ప్రతిరోజూ ఇంటింటికి చెత్త సేకరించు ట్రై సైకిల్ యందు వేయవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా సి ఆర్ పి కి తెలియజేసారు. తదనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. షెడ్డు యందు నేమ్ బోర్డు, ఫెన్సింగ్, విద్యుత్ మరియు నీటి సదుపాయాలు లేవు. సంబంధిత పనులు వెంటనే వీరవరం గ్రామ పంచాయతీ 15 వ ఆర్థిక సంఘం నిధులతో పనిని చేపట్టి 15 రోజులలో పూర్తి చేయవలసినదిగా సంబంధిత కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేశారు . గ్రామంలో ఉన్నవాటర్ ట్యాంక్ ప్రతి రోజు క్లోరినేషన్ చేయాలి, 15 రోజులకు ఒక సారి ట్యాంకు ను శుభ్రం చేయించాలి, శుభ్రం చేయించిన రోజు తేదీ ట్యాంకు యందు నమోదు చెయ్యాలని పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వీరవరం పంచాయతీ దబ్బాపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు, ఉపాధిశ్రామికులకు రోజుకు 307 రూపాయలు రావడానికి అవసరమైన కొలతలను ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తెలియజేశారు. అసంఘటిత శ్రామికులకు5 సంవత్సరాలకు 110 రూపాయలు చెల్లించి బీమా చేసుకోవాలని ఎంపీడీవో శ్రామికులకు తెలియజేశారు.

# మెగా పేరెంట్-టీచర్స్ డే సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి స్కూళ్ల సందర్శన



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 5:** మెగా పేరెంట్-టీచర్స్ డే సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా మేజిస్ట్రేట్, కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్, అన్నదేవరపేట ప్రభుత్వ హై స్కూల్, వేగేశ్వరపురం ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి తరగతి గదుల్లో విద్యార్థులతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.
కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థులతో మాట్లాడుతూ రోజుకు కనీసం 6 గంటలు నిద్ర తప్పనిసరి అని, చదువులో ఒత్తిడి కాకుండా ఆసక్తి పెంచాలని, వెనుకబడిన సబ్జెక్ట్స్‌కు రీమెడియల్ క్లాసులకు తప్పక హాజరు కావాలని, అర్థం కానిదేమైనా ఉంటే శిక్షకులను అడగడంలో సంకోచం వద్దని, ఫిజిక్స్ , ఇతర సజెక్ట్ లలో మార్కులలో వెనుకబడినా నిరుత్సాహం వద్దని సూచించారు. మీలో ప్రతిభ సాధన చెయ్యడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యం అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో స ృజనాత్మక, ప్రతిభ ఉంటుందిని, దాన్ని వెలికి తీసే బాధ్యత తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని చెప్పారు. మీలో ఉన్న ప్రతిభ మీ భవిష్యత్తును నిర్మిస్తుందని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ కలిగి ఉండాలని, అప్పుడు తప్పక విజయం సాధించవచ్చు అని ప్రోత్సాహించారు. తల్లిదండ్రుల బాధ్యత అత్యంత ముఖ్యం అంటూ విద్యార్థుల హాజరు, శైలి, పిల్లల అభ్యాస ప్రక్రియపై తల్లిదండ్రులు ప్రతిరోజూ పర్యవేక్షించాలి అని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన బోధన వలన ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల పైనే ప్రజల విశ్వాసం పెరుగుతోందని, ఇందుకు ఈ పాఠశాలలే ప్రత్యక్ష నిదర్శనం అంటూ అభినందించారు. ఈ సందర్భంగా విలేఖరులతో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ మెగా పేరెంట్, టీచర్స్ సమావేశం వలన సానుకూల ద ృక్పథంతో ప్రయోజనకర చర్చలు జరిపినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. సుమారు రెండు గంటల పాటు సానుకూల వాతావరణంలో ప్రొడక్టివ్ డిస్కషన్ జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజున 1,570 స్కూళ్లలో ఎంపిటిఎం నిర్వహించారు. 2.37 లక్షల విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రభుత్వం భాగస్వాములుగా కలిసి క ృషి చేయాలనే ప్రభుత్వ లక్ష్యంకు ఈనాటి సమావేశం సానుకూల స్పందన లభించిందని కలెక్టర్ కీర్తి చేకూరి క్లుప్త సందేశంలో పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తి తో మన తూర్పుగోదావరి విద్యా రంగాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుదాం అని పిలుపు ఇచ్చారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సుభాషిణి, ఎంఇఓ లు నెహ్రూ, బాలామణి, ప్రధానోపాధ్యాయులు రాధిక, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో10 ఐఐటి, నీట్ కోచింగ్ అకాడమీలు ఏర్పాటు



* కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గురుకులం పాఠశాలలు
* విజయవాడలో లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు
* పెద తాడేపల్లి గురుకులం పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్
* రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 05.** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా జాతీయస్థాయిలో విద్యార్థులు సీట్లు సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10 ఐఐటి, నీట్ అకాడమీ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి కె.సునీల్ రాజ్ కుమార్ అన్నారు శుక్రవారం పెద తాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఎంపీసీ బైపీసీ చదివే విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటీ, నీట్ లాంటి వాటిలో సీట్లు సాధించేందుకు నైపుణ్యం గల అధ్యాపకులతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 250 నీట్ ఐఐటి సీట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు అలాగే నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కొరకు విద్యార్థులకు విజయవాడలో విద్యార్థులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్ ను నియమించామన్నారు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలన్నారు నేటి పోటీ ప్రపంచంలో విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక, స్కౌట్ అండ్ గైడ్, ఎన్ ఎస్ సి లాంటి కార్యక్రమాల్లో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన లభిస్తాయి అన్నారు ఇటీవల లక్నోలో జరిగిన స్కౌట్ అండ్ గైడ్స్ జంబోరీ కార్యక్రమంలో 56 మంది విద్యార్థులకు పాల్గొని సర్టిఫికెట్లు సాధించడం అభినందనీయం అన్నారు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి నూతన ఆవిష్కరణల అడుగులు వేయాలన్నారు విద్యతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో నైపుణ్యం సాధించాలన్నారు ఉపాధ్యాయులు చేస్తున్న క ృషికి విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలన్నారు పదో తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్?త సాధించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు ఆత్మీయ సమావేశంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాల్గొనడం సంతోషం అన్నారు అనంతరం అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్ చేతుల మీదగా సర్టిఫికెట్లు అందజేశారు తల్లిదండ్రులకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రకాష్,రవి జైన్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీ నిట్ లో ఆక్టోపస్ కమెండోస్ మాక్ డ్రిల్



ఆకట్టుకున్న కమెండోస్ విన్యాసాలు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 05.** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో శుక్రవారం ఆక్టోపస్ కమెండోస్ డీఎస్పీ బి.రాంబాబు ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు దాడి చేస్తే వారిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి, ఆత్మ రక్షణ ఎలా పొందాలి, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా బాధితులను ఎలా రక్షించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు రక్షణ వ్యవస్థను అప్రమత్తం చేసే విధానంతోపాటు ఉగ్రవాదులు చొరబడిన భవనం పరిసరాలు, లోపలకు, బయటకు వెళ్లే మార్గాలు, భవనంలో ఎంతమంది చిక్కుకుపోయారు, బాంబులను ఏమైనా అమర్చారా, సీసీ కెమెరాల ద్వారా అనుమానితులను గుర్తించి వారిని మట్టుబెట్టటం వంటి అంశాల గురించి తెలియజేశారు. ముష్కరులు అమర్చిన బాంబులను డాగ్ స్క్వాడ్ తో కనుగొనటం, వాటిని నిర్వీర్యం చేయటం, భవనంపైనుంచి తాడు సహాయంతో కిందకు దిగటం, ఉగ్రవాదులు దాక్కున్న ఒక్కొక్క గదిని వెతికి ఉగ్రవాదులను అంతం చేయటం, ఆక్టోపస్ బృందాలు భవనంలోకి వెళ్లే విధానాలను కమెండోస్ కళ్లకు కట్టినట్లు చూపించారు. ముందుగా ఆక్టోపస్ డీఎస్పీ రాంబాబు మాట్లాడుతూ అనుకోని విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తే ఆపరేషన్ విజయవంతమవుతుందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో పోలీసులు, అగ్నిమాపక దళం, రెవిన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్, ఇంటిలిజెన్స్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన సహాయ చర్యలు తీసుకుంటూనే సమాచారాన్ని ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లి అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సి ఉంటుందని వివరించారు. 40 మంది కమండోస్ అధునాతన తుపాకులతో బృందాలుగా విడిపోయి ముష్కరులను పట్టుకున్నారు. ఆక్టోపస్ కమాండోస్, పోలీసులు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది రావటంతో విద్యా సంస్థల్లో ఏం జరుగుతుందో తెలియక కొంతసేపు అయోమయానికి గురయ్యారు. తీరా విషయం తెలుసుకుని ఊరట చెందారు.
ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు శివాజీ, నీలకంఠ, తాడేపల్లిగూడెం డిఎస్పీ విశ్వనాథ్, సీఐ ఆదిప్రసాద్, ఎస్సై నాగరాజు, రెవిన్యూ అగ్నిమాపక, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందితోపాటు పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో వైసీపీ సంతకాల సేకరణ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 5:** మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చెయ్యడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇర్రిపాక గ్రామ సర్పంచ్ తిర్రి దేవి వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, మండల ఉపాధ్యక్షుడు భూమాడి గణపతి రావు, మండల కార్యదర్శి తిర్రి రాజా, జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, గౌరిశెట్టి దుర్గ, కోట జోగినాయుడు, బుర్రి లక్ష్మణరావు, పప్పల అప్పారావు, మాకిరెడ్డి అచ్చారావు, కొండ్రపు కన్నారావు, భూరెడ్డి రాంబాబు, పైలా అప్పారావు, చుక్కా ప్రసాద్, పైలా కాశీబాబు, రెడ్డి బాబురావు, చుక్క సత్తిబాబు, కొండ్రపు సన్యాసి రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 5:** ఏలేశ్వరం మండలం సిరిపురం మనం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానూరి రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జగ్గంపేట మార్కెట్ సెంటర్ లో పేదలకు భోజన ప్యాకెట్లు అందజేసి దుప్పట్లు పంపిణీ చేశారు. మానూరి లతా గంగరాజు స్థాపించిన మనం సేవా ఫౌండేషన్ వలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని రామ్ చరణ్ తెలిపారు. మనం సేవా ఫౌండేషన్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన రోజు జరుపుకునేవారు స్నేహితులతో అనవసర ఖర్చులు చెయ్యకుండా సేవాభావం అలవరుచుకొని పేదలకు సహాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మానూరి రామ్ చరణ్, ఖండిల్లి ప్రసాద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ఎజెండా...

దర్శిపర్రు ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 05.** గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని ఆ రుణాన్ని ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా కొంత వరకు తీర్చుకోగలనని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం దర్శిపర్రులో ప్రజాదర్బార్ కార్యక్రమంలో శుక్రవారం ఆయన ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శిపర్రు గ్రామంలో ప్రతినెల రూ.35 లక్షల 3500 పింఛన్ల రూపంలో ప్రభుత్వం అందిస్తుందని, తల్లికి వందనం ద్వారా తల్లులకు 81 లక్షల 12 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి 2,54 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించామని గుర్తు చేశారు. అదేవిధంగా దర్శిపర్రు గ్రామంలో యల్లనాటి సమస్యగా ఉన్న ఆక్వైన్ భూముల రికార్డు పరిష్కరించామని రైతులు వారి భూమి ఆక్వైన్లో లేదని సతమతమవుతుంటే కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్య పరిష్కరించామన్నారు. అదేవిధంగా ఈయన భూముల సమస్య కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అత్యంత ఇబ్బంది కలిగించే రోడ్ల నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని జనవరి 1 నాటికి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. అభివృద్ధి నిరంతరం జరగాలన్నదే నా తపన అని ప్రజల సొమ్ము ప్రజలకే అందించాలని సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. ఏ సమయంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. పుల్ల బాబి, తదితర అధికారులు పాల్గొన్నారు

# నేత్రదానం చేసిన సోమరత్నం



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 5:** మండలంలోని మలకపల్లి గ్రామంలో నేత్ర దానం చేసిన అడపా సోమరత్నం(75). ఈ కార్యక్రమాన్ని తాళ్లపూడి మండల లైన్స్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ల పర్యవేక్షణ జరిగిందని మానవత మాజీ అధ్యక్షులు సాయన సుబ్బారావు తెలిపారు. ఈ నేత్ర దానం చేసిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక్కరు దానం చేసిన కళ్ల వలన ఇద్దరికి కంటి చూపు ఇవ్వగలమని సాయన సుబ్బారావు అన్నారు. నేత్ర దానం చేసే వారు 9866411329 నంబర్ కి ఫోన్ చేయవలెనని చెప్పారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం - తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అవసరం

**ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాల్లో ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:**ప్రతి విద్యా సంస్థలోను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతరం సత్సంబంధాలు కలిగి ఉండడం వల్ల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట పడుతుందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో గోరంట్ల పాల్గొన్నారు. ఈ సందరరేగా గోరంట్ల మాట్లాడుతూ, భవిష్యత్తు సవాళ్ళ తో పోటీపడే విధంగా రాష్ట్రంలో విద్యారంగం అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకు వస్తుందని అన్నారు. కళాశాలలో అదనపు తరగతుల గదుల నిర్మాణానికి నిధులు మంజూరుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ వి ఎల్ నరసింహారావు మాట్లాడుతూ, మెగా సమావేశం విజయవంతమైందని ఈ కళాశాల ప్రస్తుతం 1500 మంది విద్యార్థులు విద్యార్థులు చదువుతున్నారని అన్నారు, గత మూడేళ్ల నుండి వరుసగా 61 శాతం నుంచి 85 శాతం వరకు ఉత్తీర?త శాతం పెరిగిందని ఆయన అన్నారు. నీట్, ఇంజనీరింగ్ కోచింగ్ లో విద్యార్థులను పాత బిల్డింగుల్లో మరమ్మతులు తోపాటు బాత్రూముల నిర్మాణం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ విద్యార్థుల విద్య ప్రోగ్రెస్ నివేదికలను అంచనా వేసుకుంటున్నామని, ఇదే విధానం ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో త్రినాధ రాజు , కే కిరణ్ కుమారు, జ్యోతిర్మయి ,బి రామక ృష? ,ఏ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ధవళేశ్వరం బాలికల ఉన్నత పాఠశాలలో...

స్తానిక బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ డే కార్యక్రమంలోగోరంట్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల అభ్యాస దిశను నిర్దేశించి, వారి ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, మౌలిక వసతులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తోపాటు ఇంటర్ విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని చెప్పారు.

బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎస్ డి ఎస్ ఎక్స్, నాసా నెహ్రూ ప్లానిటోరియం సంయుక్తంగా నిర్వహించిన అంతరిక్ష శాస్త్రము ప్రపంచ జ్ఞానం లో చురుకైన పాత్ర పోషించి,

అంతరిక్ష విజ్ఞానంలో ప్రతిభ చాటిన విద్యార్థిని కందుల జెస్సీ ను ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, ఎమ్ ఈ వో లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నరు.

# కోరుకొండలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్..

**తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..**




**కోరుకొండ,పెన్ పవర్,డిసెంబర్ 5:** కోరుకొండ హై స్కూల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా స్కూల్ విద్యార్థులతో కలిసి ఎలా చదువుతున్నారో విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ఒక్కో విద్యార్థికి సంవత్సరానికి 83 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అని

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం పేరెంట్స్ టీచర్స్ అవగాహన ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమాన్ని అన్నారు. ప్రతి విద్యార్థి స్కూల్లో ఎలా చదువుతున్నారో టీచర్ ని అడిగి తల్లిదండ్రులు తెలుసుకోవాలని బొడ్డు వెంకటరమణ చౌదరి తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం స్కూల్ టీచర్స్ తల్లిదండ్రుల చేత ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు, కంటే కేశవరావు,తెలగంశెట్టి శ్రీను,రొంగల శ్రీను, జనసేన నాయకులు బదిరెడ్డి దొర, జజ్జుల గణేష్, జజ్జుల రాము, అడ్డాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు తాడ్వాయి తప్ప వేరే ఆప్షన్ లేదు...

**వన్ టైం సెటిల్మెంట్ 3 లక్షల84 వేలు**



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 5.**మండల తాసిల్దార్ కార్యాలయం నందు చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వల్ ప్రజా ప్రతినిధులతో, గ్రామ పెద్దలతో,అధికార,ప్రతిపక్ష పార్టీ నాయకుల సమక్షంలో నిర్వాసితుల పునరావాసం పై సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పీవో మాట్లాడుతూ గిరిజనేతరులైన కూనవరం, టేకులబోరు నిర్వాసితులకు తాడ్వాయి తప్ప పునరావాసానికి వేరే ఆప్షన్ లేదనికి తేల్చి చెప్పారు. నిర్వాసితుల కోసం ప్రభుత్వం కొన్న భూమి పూర్తి అయిన తరువాత మాత్రమే సెకండ్ ఆప్షన్ అన్నారు. కూనవరం నిర్వాసితుల పిడిఎఫ్1343 కి 782, టేకులబోరు822 మందికి 602 మంది తీర్మానం ఇచ్చారని తెలిపారు.కూనవరం 561, టేకులబోరు 220 మంది ఆమోదం తెలపాలని అన్నారు. నిర్వాసితులైన మీరు జీవనోపాధి కోసం ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం మీకోసం ఏపీఐఐసీ పరిశ్రమను స్థాపించి మీ జీవన భ ృతి కి దోహదపడుతుందని చెప్పారు. మీకు ఏర్పాటు చేసిన పునరావాసాల వద్ద ప్రభుత్వం బేసిక్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఏర్పాటు చేస్తుందని,చట్ట ప్రకారంగా పనిచేస్తామని తెలిపారు.ప్రభుత్వం మూడు ఆప్షన్స్ ఇచ్చిందని స్థలం ఇచ్చి గ ృహం కట్టి ఇస్తామని,స్థలం ఇచ్చి 2 లక్షల84వేలు గ ృహ నిర్మాణానికి,పై రెండు వద్దనుకుంటే స్థలానికి ఒక లక్ష,2లక్షల 84వేలు ఇంటి నిర్మాణానికి కలిపి వన్ టైం సెటిల్మెంట్ చేస్తామని ఈ మూడు ఆప్షన్లో మీకు ఏది కావలిస్తే అది కోరుకోవచ్చునని పేర్కొన్నారు. స్థలం,ఇల్లు ఆప్షన్ తీసుకొని వారు ఈనెల10వ తారీకు వరకు సమయం ఉన్నదని చెప్పారు. నిర్వాసితులు మరొకసారి తాడువాయి చూస్తామని అనడంతో తాసిల్దార్ కు బస్సు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆదివారం మరొక్కసారి సమావేశం ఏర్పాటు చేసి మీకున్న సందేహాలను నివ ృత్తి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,టిడిపి మండల ప్రెసిడెంట్ ఎడవల్లి భాస్కరరావు, జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర,సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు,సిపిఐ మండల ప్రెసిడెంట్ లంబు శ్రీనివాసు, తాసిల్దార్ ధర్మేంద్ర,వీఆర్వో వెంకన్న గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**సర్పంచ్ దండియ్య**




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 5.** క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు ఎంతో అవసరమని వేళ్ళ చింతల గూడెం గ్రామ సర్పంచ్ గోళ్ళ దం డియ్య అన్నారు. మండలంలోని పెద్దాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకి పోసియ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి సర్పంచ్, ఎంపీటీసీ లాజరు, మండల విద్యాశాఖ అధికారులు జి శ్రీనివాసరావు, ఏ ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందరరేగా అతిథులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యను అభివ ృద్ధి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. విద్యార్థులకు కావలసిన ఏక రూపు దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివ ృద్ధికి క ృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి సమావేశం లో పాల్గొని మాట్లాడటం వల్ల ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకొని వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ ప్రముఖులు కొర్ల పాటి అన్నవరం పాఠశాలలో జరిగిన సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు, గ్రామస్తులకు సుమారు 200 మందికి భోజన వసతులను ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా హెచ్ఎం పోసియ్య క ృతజ్ఞతలు తెలిపారు.అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమిక ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎం 3.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం..

**రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..**



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 5:** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి స్పష్టం చేశారు. బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన 'ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కంటే కేశవరావు,అడపా వీరబాబు,తనకాల నాగేశ్వరరావు, రాజేష్, పుప్పాల వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా టీచర్స్, పేరెంట్స్ ఆత్మీయ సమావేశం



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 5:** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా మెగా పేరెంట్, టీచర్స్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు హాజరై పాఠశాలలో పిల్లలు ఏర్పాటు చేసిన సందర్శించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు వివరించారు. ఆడపిల్ల చదువులు పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లల చదువులపై ప్రత్యేక ద ృష్టి పెట్టి వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పకీర్, ఎంపీటీసీ దొడ్డ శీను, జనసేన మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లోక రక్షకుడు యేసుక్రీస్తు విలియమ్స్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 05.**గోపాలపురం మండల రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా క్రిస్టమస్ వేడుక ఘనంగా జరిగింది. ఈ ప్రార్థన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంది అవార్డు గ్రహీతలైన జి.విలియమ్స్, జి.మనసేలు హాజరయ్యారు. ఈ సందరరేగా డాక్టర్ విలియమ్స్ మాట్లాడుతూ.. మానవుల పాప పరిహారార్థం మనుష్య కుమారునిగా ఈ లోకంలో జన్మించారని అన్నారు. ఆయన పుట్టినరోజున సర్వ మానవాళి పండుగ చేసుకుంటున్నారని అన్నారు. క్రిస్మస్ అంటే ఐక్యత, రక్షణ మార్గము ఆయన చూపిన మార్గంలో మానవులంతా నడుచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ మనసే కూడా క్రిస్మస్ సందేశాన్నిస్తూ.. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. వ ృద్ధులకు, దేవుని సేవకులు, దివ్యాంగులు తదితరులు 160 మందికి రగ్గులను పంపిణీ చేశారు. అంతకుముందు క్రిస్టమస్ కేకు కట్ చేసి, క్యాండిల్ లైట్ సర్వీస్ చేశారు. ఈ సందరరేగా రక్షణ సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి తెలుసుకొని డాక్టర్ విలియమ్స్, మనస్సే లు అభినందించారు. రక్షణ సేవా సమితి అధ్యక్షులు గెల్లా ఎలీషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. సమితి వ్యవస్థాపకులు కె.కన్నందాసు, జి.మధు, కార్యదర్శి టీ.యేసురాజు కే.శ్యాంబాబు, బి.షాలేం, దాసరి.రామారావు కే.మనోహర్ కే.శ్యాంబాబు కే.రాజా సుధీర్, వివిధ గ్రామాల నుంచి పాస్టర్లు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డా.జి.,విలియమ్స్, మనస్సేలను రక్షణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు దుస్సాలువాలు, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం అవసరం జమాల్ ఖాన్



**చింతూరు, పెన్ పవర్ డిసెంబర్ 5:**విద్యార్థుల బంగారు భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం కీలకమని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల యాజమాన్యం ప్రత్యేక ఆహ్వానం మేరకు నిమ్మలగూడెంలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మొహమ్మద్ జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు, ప్రవర్తన, పాఠశాల అభివ ృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి చర్చలు జరుపుతూ ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులతో పాటు ఇతరుల తల్లిదండ్రుల పట్ల కూడా గౌరవం, ప్రేమ చూపే విధంగా అభివ ృద్ధి చెందాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు గౌరవ భావం కలిగి ఉండాలని చెప్పారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడం ఉపాధ్యాయుల బాధ్యతగా పేర్కొంటూ, విద్యార్థుల మానసిక మరియు శారీరక ద ృఢత్వం కోసం యోగా, క్రీడలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు అభివ ృద్ధి కోసం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని జమాల్ ఖాన్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూడి జెడ్పి హై స్కూల్లో మెగా పేరెంట్-టీచర్స్ డే



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 5:**మెగా పేరెంట్-టీచర్స్ డే సందరరేగా తాళ్లపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ వేణు గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ రోజుకు కనీసం 6 గంటలు నిద్ర తప్పనిసరి అని, చదువులో ఒత్తిడి కాకుండా ఆసక్తి పెంచాలని, అర్థం కానిదేమైనా ఉంటే శిక్షకులను అడగడంలో సంకోచం వద్దని సూచించారు. మీలో ప్రతిభ సాధన చెయ్యడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యం అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో స ృజనాత్మక, ప్రతిభ ఉంటుందిని, దాన్ని వెలికి తీసే బాధ్యత తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో కొన్ని లోపాలను కలిగియున్న పలు సౌకర్యాలు కల్పించాలని ఎంపిడిఓ కు విన్నవించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తదుపరి టాయిలెట్స్ ను, తరగతి గదులను పరిశీలించారు. అదేవిధంగా క్రాఫ్ట్ రూమ్, లాబ్, లైబ్రరీ, స్పోర్ట్స్ రూమ్ లను పరిశీలించి, సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ జి.శ్రీనివాస్, వైస్ చైర్మన్ పి.శాంత కుమారి, ఉపాధ్యాయులు ఎం.రాజకుమారి, ఏ.హనుమంతరావు, మనోజ్ కుమార్, పీడీ లు కె.వెంకటేశ్వరరావు, జి.ధనలక్ష్మి తదితర ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైసూర్ ఆశ్రమంలో జి ఆర్ కే దంపతులు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 5:** కరా?టక రాష్ట్రం మైసూర్ ఆశ్రమంలో శ్రీశ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి కి పాదపూజ కార్యక్రమం పూలతో శుక్రవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ,గీతాంజలి దంపతులు ఘనంగా నిర్వహించారు. దత్త జయంతి సందరరేగా స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీర్వాదం పొందారు .జి ఆర్ కె దంపతులను ఎక్కడో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుధీర ప్రాంతం నుండి ఇక్కడికి రావడం చాలా సంతోషకర విషయమని సచ్చిదానంద స్వామి అభినందించారని రవికుమార్ తెలిపారు. ఈ దంపతుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచ్చిదానంద స్వామిని దర్శించుకోవడం ఎంతో అద ృష్టంగా భావిస్తున్నట్లు జి ఆర్ కె దంపతులు తెలిపారు.

## ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేయండి

* సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ,డిసెంబర్ 5:**
గ్రామాల ,మండల జిల్లా స్థాయిల వరకు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజల తరఫున పోరాటాలు చేయాలని, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి ఈశ్వరయ్య మాట్లాడుతూ,
పార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక–రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈశ్వరయ్య విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యారంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమన్నారు. బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించకపోవడం పేదలను మోసం చేస్తుందని అన్నారు.
2014లో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి నిర్మించిన ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు తీసుకోవడం పూర్తయిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు అందించలేని పరిస్థితి ఏర్పడిందని ఈశ్వరయ్య ఆరోపించారు. ఇప్పటికే కట్టిన టిడికో ఇళ్లు అయిన వెంటనే పేదలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.స్మార్ట్ మీటర్లపై కూటమి ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడిన నాయకులు అధికారంలోకి వచ్చాకే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై రూ.12,000 కోట్లపై చిలుకు భారం మోపుతున్నారని అన్నారు. రోజుకు 14 గంటల పని వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం యత్నించడం బానిసత్వపు వైఖరి అని ఆయన మండిపడ్డారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక చట్టాల ఉల్లంఘనకుగానీ, కార్మికులకు ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకుగానీ సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.
పెట్టుబడుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన లోకేష్ పై విమర్శలు గుప్పించారు. విదేశీ పర్యటనలు చేస్తూ పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నా, రాష్ట్రంలో ఒక్క పెద్ద పరిశ్రమ అయినా ప్రారంభమైందా? ఒక్క కొత్త ప్రాజెక్టు వచ్చిన నెల కొందా? అని ఈశ్వరయ్య ప్రశ్నించారు. సిపిఐ శతాబ్ది మహాసభ ఖమ్మం నుంచి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాసమస్యల పరిష్కారానికి నూతన దిశానిర్దేశం ఇవ్వనున్నదని గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి కొండలరావు, పి లావణ్య, కె శ్రీనివాస, సప్ప రమణ, పి త్రిమూర్తులు, అల్లం వెంకటేశ్వరావు, నల్ల రామారావు పి డెమిడుబాబు, రెడ్డి రమణ ఎం ప్రసాద్, నాగరాజు, పంతం నాగేశ్వరావు, జట్ల పెద్దాయన సత్యనారాయణ , కొండావతి దుర్గమ్మ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో విద్యాసంస్థలు నడపడం ఆదర్శ సంస్థల గొప్పతనం



**గోకవరం, పెన్ పవర్, డిసెంబర్ 05 :** ప్రతీ విద్యార్థి జ్ఞానతృష్టతో ఉన్నప్పుడే భావిభారత విజ్ఞాన శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని మినర్వా విద్యాసంస్థల ఫౌండర్ డివిఎస్ రాజు అన్నారు .ఆదర్శ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులతో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఛైర్మన్ పి కనకరాజు, సెక్రటరీ నాగమణి ఆధ్వర్యంలో
ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మినర్వా ఫౌండర్ డివిఎస్ రాజు (రమేష్) పాల్గొన్నారు .విజ్ఞానంతో కూడిన శాస్త్రీయ పరిశోధ విధానాన్ని విజ్ఞానంతో ప్రదర్శించిన విద్యార్థులను ఆయన అభినందించారు.
ఈ సందర్భంగా డివిఎస్ రాజు మీడియాతో మాట్లాడుతూ
ఈ విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం చాలా శ్రమతో కూడినదని, దీనిని నిర్వహించిన ఉపాధ్యాయుల బృందాన్ని ఆయన కొనియాడారు .ప్రస్తుత విద్యావిధానం కార్పొరేట్
విదానంగా మారిపోయిందని కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితమైనా
ఛైర్మన్ కనకరాజు ఇటువంటి మారుమూల గ్రామమైన
తన పుట్టిన సొంత ఊరిలోనే ప్రారంభించి
నిర్వహించి గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థుల కృషి ఎంత అయితే ఉందో ఉపాధ్యాయుల కష్టం రెట్టింపు స్థాయిలో ఉంటుందని అన్నారు .కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ఛైర్మన్ కనకరాజు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించడం విద్యార్థులు దానిపై వివరణ వివరిస్తున్న తీరు వారిలో విద్యా ప్రతిభను తెలియపరుస్తున్నదని అన్నారు. ప్రధానంగా ఓ చిన్నారి విద్యార్థిని 'అమ్మ ప్రేమపై' పాటరూపంలో అమ్మ యొక్క గొప్పతనాన్ని వివరించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జల్లూరి సత్యనారాయణ, కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ త్రినాథ్ రావు
డైరెక్టర్,ప్రవళిక ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదులు వస్తే సహించేది లేదు

* ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి
* తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్5:**విద్యార్థులకు అసౌకర్యం కలిగే విధంగా ఉన్న తిరిగి పాఠశాలపై ఫిర్యాదులు ఇచ్చిన సహించేది లేదని విద్యార్థుల భవిష్యత్తు తనకు ముఖ్యమని రంపచోడవరం శాసనసభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీష దేవి హెచ్చరించారు.
కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశ పెట్టిన పథకాలు అమోఘమని అన్నారు. గంగవరం మండలం కొత్తాడ కస్తూరా్బ గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటి వైస్ చైర్మన్..కె సూర్యలక్ష్మి అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కస్తూరిబా బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ కె. పద్మావతి సౌజన్యంలో మా తెలుగు తల్లికి మల్లెపూ దండ గేయంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ద పెట్టేలా తగు శ్రద్ద వహించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అలాగే తమ పిల్లలపై తలిదండ్రులు కూడా పూర్తి పర్యవేక్షణతో ఉండాలని కోరారు. విద్యార్థులకు తల్లికి వందనం వర్తింప జేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అని కొనియాడారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం ఇంట్లో ఒక్క పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపు జేస్తే మన ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు నాణ్యమైన ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు అందిస్తుందని అలాగే వసతి గ ృహాల్లో వారికి అదనంగా కొన్ని రకాల సదుపాయాలు కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకి దోహద పడుతుందని స్పష్టం చేసారు. గత ప్రభుత్వంలో తల్లిదండ్రుల సమావేశాలే కరువయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో చాలా మంచిగా ఇలాంటి సమావేశాలు పండుగ వాతావరణంలో ఏర్పాటు చేయటంతో పాటూ ఆయా పాఠశాల, కళాశాల, వసతి గ ృహల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో వారే గుర్తించి పరిస్కారం కొరకు సూచనలు చేసే వెసలుబాటు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. అలాగే విద్యాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన ద ృష్టిలో పెడితే పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థ ద్వారా కలిగే జ్ఞానంతో పాటూ అన్ని రంగాల్లో జ్ఞానము సంపాదించాలన్నారు. ఆడపిల్లలు ఎలాగ ఉండాలన్న దానిపై వారిని చైతన్యం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా కలిగే నష్టాలపై క్షుణ?ంగా వివరించారు. కాబట్టి అలాంటి
దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు ఖచ్చితంగా పిల్లల పురోభివ ృద్ధి పై ఎప్పటి కప్పుడు వారి తల్లిదండ్రులకు తెలియ జేయాలన్నారు. ప్రతీ విద్యార్థి యోగ క్షేమాలు పై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పాఠశాలలో కొన్ని రకాల సమస్యలు ఉన్నట్లు ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఉందన్నారు. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఇంకా తన ద ృష్టిలో పలు సమస్యలు ఉన్నాయని అలాంటి సమస్యలు పునరావ ృతం కాకుండా చూసుకోవాలని యాజమాన్యానికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ జిల్లా విద్యా శాఖా ధికారి మల్లేశ్వరరావు, గంగవరం మండల విద్యా శాఖాధికారి మల్లేశ్వరరావు , ఎంపీడీఓ లక్ష్మణరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తురక లక్ష్మణరావు, మొల్లేరు సొసైటీ చైర్మన్ పాము అర్జున్, మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, ఎంపీటీసి పండా ఆదినారాయణ, దుమ్ముల భాను, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు పుట్టపల్లి నీలాలమ్మ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, శారపు సత్యవేణి, మాజీ సర్పంచ్ పరమేశ్వర దొర, తెదేపా నాయకులు పూలే రాజు, కారం ప్రసాద్, రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ తుర్రం రంగబాబు, గంగవరం సిడిపిఓ వి.సుచరిత ఆదిలక్ష్మి, ఉపాధి హామీ ఏపీఓ ప్రకాష్ , ఎస్సై వెంకటేష్ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు,తల్లిదండ్రులు ,పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పామర్రు జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం.




**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 5:**కే గంగవరం మండలంలోని అన్ని పాఠశాలలోని మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.అన్ని పాఠశాలలో వాతావరణం నెలకొంది. ఈ సమావేశంలో విద్య కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక ముఖ్య ఉద్దేశంతో నిర్దేశిత లక్ష్యంతో పిటిఎం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక దిశా నిర్దేశంగా దోహదపడుతుందన్నారు.ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారు,ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారు అనేది తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందన్నారు.కే.గంగవరం మండలం పామర్రులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మెగా పేరెంట్ – టీచర్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ బి. చంద్రశేఖర్ అధ్యక్షతన, మండల తాసిల్దార్ శివ ప్రసాద్ పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు పంపన నాగమణి సుబ్బారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమావేశానికి 90మందికి పైగా తల్లిదండ్రులు, 103 మంది విద్యార్థినులు మరియు విద్యార్థులు హాజరవడంతో కళాశాల పరిసరాలు సందడి చేశాయి.కే గంగవరం మండలం కోటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఏ నాగరాజు,విద్య కమిటీ చైర్మన్ హాజరైనారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉంది.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 5**: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందని జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణికుమారి ఆధ్వర్యంలో, సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జ్యోతుల నవీన్ కుమార్,తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు వారికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరవరం,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ, కుర్ల చినబాబు, విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ల బాబులు, సీనియర్ రాజకీయ నాయకులు ఎస్.ఎస్.రాంకుమార్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, భూపాలపట్నం ప్రసాద్, టిడిపి నాయకులు తూముకుమార్, కాళ్ళ వెంకటేష్, మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు, దాడి చినబుజ్జి, గౌతు చిన్న, గంధం ప్రభాకర్, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, విద్యార్థుల తల్లితండ్రులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాకినాడలో తీరభద్రతపై పటిష్ట చర్యలకు మద్దతుగా సమగ్ర విడువ



జిల్లా అధికారుల తాజా ఆదేశాలు

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 5:** జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయిలో కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశంలో సముద్ర తీరంలో ప్రమాదాలు నివారించేందుకు భద్రత చర్యలను పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో మత్స్య శాఖ, మెరైన్ సెక్యూరిటీ పోలీస్, ఇండియన్ కోస్ట్ గార్డ్ ,పోర్టు, నేవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.పండుగల సందర్భంగా మరియు స్నానాల సమయంలో ప్రజలు సముద్రాల్లోకి ఎక్కువగా వెళ్లే అవకాశం ఉన్నదంటే, భద్రతా సిబ్బంది ు తీరభద్రత రక్షకులు, సమన్వయ బృందాలు ు షెడ్యూల్ ప్రకారం పెట్రోలింగ్ చేసి, సముద్రంలోకి వెళ్లేవారిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మత్స్యకారుల వేటాకాలంలో ప్రమాదాలు రాకుండా జాగ్రత్తలు ుగజఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచడం, వాతావరణ మార్పులు, వేటాపై అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి అవకాశాలను ప్రోత్సహించారు. ప్రత్యేకంగా ఎన్టీఆర్ బీచ్, సూర్యారావుపేట బీచ్, ఉప్పాడ బీచ్ వంటి క్రమబద్ధ పర్యటక బీచ్‌ల వద్ద భద్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశాలిచ్చారు. మత్స్యకారులకు, స్నానాలకు వస్తున్న ప్రజలకు మరియు తీరదోపిడికి బాధ్యులైన అధికారులకు ఒక సమన్వయ బృందంగా వ్యవహరించ మని పై సమావేశంలో స్పష్టం చేశారు.

## మట్టి ఆరోగ్యం - మనందరి ఆరోగ్యం

- మనం మట్టిని రక్షిసే..మట్టి మనల్ని రక్షిస్తుంది - డా. అడ్డాల



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 5:**
ప్రపంచ మట్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో అకాడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా డా.నాయుడు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ నేల దినోత్సవం నిర్వహిస్తారని,నేల ఆరోగ్యం, భూవనరుల సుస్థిర నిర్వహణకు సంబంధించిన అవగాహన పెంపుదల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మనం తీసుకునే ఆహారంలో 95% నేల నుంచే లభిస్తుందని, నేల మొక్కల పెరుగుదల, నీటి శుద్ధి, కార్బన్ నిల్వ, జీవావరణ వ్యవస్థల నిర్వహణకు ఆధారం అని అన్నారు.శ్రీ సత్య దంత వైద్యశాల అధినేత డా.అడ్డాల మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా 33% నేలలు క్షీణించాయని, దీనికి పోషకాల లోపం, ఉప్పు పేరుకుపోవడం, రసాయనాల అధిక వాడకం,నీటి కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాలు ప్రధాన కారణాలని వివరించారు. నేల ఆరోగ్యం దెబ్బతినడం వలన పంట ఉత్పాదకతతో పాటు ఆహార పోషకాల స్థాయిలు కూడా తగ్గిపోతున్నాయని చెప్పారు.దీనికి తీసుకోవాల్సిన చర్యలుగా ్ల సేంద్రీయ ఎరువుల వినియోగం్ల సుస్థిర నేల నిర్వహణ పద్ధతుల ఆచరణ్ల తడి%-%పొడి చెత్త వేరు చేయడం్ల ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటికాలుష్యాన్నినివారించడం్ల మొక్కలు నాటడం్ల భూసార పరీక్షల ద్వారా నేల పోషకాల స్థాయి తెలుసుకోవడం వంటి చర్యలను సూచించారు. "భూమి తల్లి మనిషి అవసరాలన్నీ తీరుస్తోంది%ౌ% కాని మనం మాత్రం తిరిగి ఏమీ ఇవ్వలేకపోతున్నాం. మనం మట్టిని రక్షిస్తే, మట్టి మనల్ని రక్షిస్తుంది" అని డా. అడ్డాల పేర్కొన్నారు.కార్యక్రమంలో తేజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం...

**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 05:** శుక్రవారం అడ్డతీగల మండలంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ స్కూల్ దుప్పలపాలెం, ఎంపీపీ స్కూల్ రాయపల్లి ఆశ్రమ యుపి స్కూల్ రాయపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపల్లి పాఠశాల లో కార్యక్రమం నిర్వహించారు.
ఈకార్యక్రమంలోతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల యొక్క నైపుణ్యాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని. విద్యార్థులకు ప్రగతి పత్రాలను ఇవ్వాలని, వీటి ద్వారా విద్యార్థుల యొక్క స్థాయి తల్లిదండ్రులకు తెలుస్తుందని వీరిని, నైపుణ్యాలు అభివృద్ధి చేయుటకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని దీనిలో విద్యార్థుల యొక్క ప్రగతి, హాజరు, ఆరోగ్య విషయాలు వారి అలవాట్లు, అభివృద్ధిలో మొదలైన విషయాలు నమోదు చేయ బడతాయన్నారు . విద్యార్థులు ప్రదర్శించిన టి ఎల్ ఎం , హెచ్ పి సి కార్డులో పి ఎ ఆర్ ఎల్ , ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ద్వారా పొందిన, అభివృద్ధి రికార్డులు జాదుయి మితారా కిట్స్ ప్రదర్శనను పరిశీలించారు.



# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన చేపట్టడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలో జరుగుతున్న మెగా పిటిఎం సమావేశాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల వేము లోవ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల లో జరుగుతున్న సమావేశంలో డిడి రుక్మండయ్య పాల్గొని గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు తదితర విషయాలను తల్లిదండ్రులకు వివరించారు. అలాగే నెల్లిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశంలో ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు ,బాలికల ఉన్నత పాఠశాలలు ,జూనియర్ కాలేజీల్లో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఎంపీపీ కృష్ణారెడ్డి ,జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి ,సర్పంచ్ అక్కమ్మ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సోలార్ ని అందరూ ఉపయోగించుకోండి ఎమ్మెల్యే బత్తుల..




**కోరుకొండ,పెన్ పవర్,డిసెంబర్ 5:** ప్రజలందరూ సోలార్ ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కోరుకొండ మండలం ఆదిత్య ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రధానమంత్రి సోలార్ రూఫ్ టాప్ అవగాహన మరియు శిక్షణా సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఇంటి పైకప్పుపై సోలార్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకునేందుకు 'ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకానికి కేంద్రం శ్రీకారం చుట్టిందని దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ ఇస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం రాయితీ కింద ఒక్కో కిలోవాట్కు రూ.30వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు అయితే రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. మూడు కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ను ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చులో కేంద్రం గరిష్ఠంగా రూ.78 వేలు భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకులు రుణాలు పొందొచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడపా శ్రీనివాస్,అడపా వీరబాబు,అడ్డాల శ్రీను, కలవలపల్లి శ్రీనివాస్, రంగా, తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎస్. నాయకర్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా "మెగా పేరెంట్ మీట్-3.0"



**కాకినాడ, పెన్ పవర్ డిసెంబర్ 5:**
ఎం.ఎస్. నాయకర్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో రాష్ట్ర విద్యాశాఖ పిలుపు మేరకు శుక్రవారం ఉదయం కళాశాల డిజిటల్ సెమినార్ హాల్లో నిర్వహించిన "మెగా పేరెంట్ మీట్-3.0" ను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి.రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు- ఉపాధ్యాయులు - విద్యార్థులు ఒక లక్ష్యంగా కట్టుబడి పనిచేస్తేనే ఇంటర్ విద్యలో అద్భుత ఫలితాలు సాధ్యమంటూ వక్తలు సూచించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డి.ఎస్.ఓ రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద భావ పరిషత్ జోనల్ కన్వీనర్ కె.మహాలక్ష్మి, ప్రముఖ అడ్వకేట్ ,కాకినాడ బార్ కౌన్సిల్ లీగల్ ప్రతినిధి జి.దివ్య శ్రీ విద్య,ఎంఎస్ ఎన్ చారిటీస్ ట్రస్ట్ బోర్డు సభ్యులు పిర్ల లక్ష్మీ ప్రసన్న రాంజీ, పి.దుర్గాప్రసాద్, మందపాక దుర్గాప్రసాద్, నురుకుర్తి సత్య సాయి, రాళ్లపూడి ప్రకాష్, పేరెంట్స్ కమిటీ మెంబర్ సురేష్ పాల్గొని తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు.

సమావేశ ప్రారంభంలో విద్యార్థులు అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం గ్రూపులు, కోర్సుల వారీగా క్లాస్ టీచర్లు తల్లిదండ్రులతో సమావేశమై విద్యార్థుల ప్రగతి, విద్యా మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.తదుపరి దశలో కాలేజీ వరండాలో ఏర్పాటు చేసిన సైన్స్ మోడల్స్ ఎగ్జిబిషన్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ బుక్ స్టాల్ను అతిథులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సంకల్ప్%-%2025 (50 రోజుల ప్రణాళిక), ఎథిక్స్ %ు% హ్యూమన్ వాల్యూస్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అధ్యాపకులు, విద్యార్థులు అవగాహన ప్రసంగాలు నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులు నగదు బహుమతులతో సన్మానించగా, అనంతరం అతిథులను కూడా కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపక%-%అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి

- పెదపాడు మండల టిడిపి అధ్యక్షులు మరడాని రవి

**ఏలూరు డిసెంబర్ 5 పెన్ పవర్ :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని పెదపాడు మండల టిడిపి అధ్యక్షుడు మరడాని రవి అన్నారు. శుక్రవారం పెదపాడు మండలం వీరమ్మ గుంట గ్రామ మండల ప్రజా పరిషత్ స్కూల్ స్కూల్ జరిగిన విద్యార్థుల మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పెదపాడు మండల టిడిపి అధ్యక్షుడు మరడాని రవి, గ్రామ సర్పంచ్ మరడాని వెంకట లక్ష్మణ సోమేశ్వరరావు, పెదపాడు మండల విద్యాశాఖ అధికారి సబ్బతి నరసింహమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మరడాని రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను గౌరవించడం ప్రథమ కర్తవ్యం గా పెట్టుకుందన్నారు. విద్యార్థులను భావితరాల కోసం ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం ఉపాధ్యాయులు ముందు ఉండాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి సబ్బిడీ నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. వీరమ్మ గుంట మండల పరిషత్ స్కూల్ హెచ్ఎం ఏ . అప్పారావు నాయుడు



మాట్లాడుతూ పాఠశాలలో ఎవరు ప్రామాణికంగా విద్యను బోధిస్తున్నారో, అంతకంటే నాణ్యత ప్రమాణాలు తో కూడిన విద్యను బోధించడానికి ప్రభుత్వం ఒక టీంను ఏర్పాటుచేసి ఏర్పాటుచేసి ఉపాధ్యాయు లను ప్రపంచ దేశాలకు పంపిస్తున్నారని, అక్కడ వాళ్లంతా నేర్చుకొని మన దేశానికి వచ్చి నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాడని వెంకట లక్ష్మణ సోమేశ్వరరావు, దెందులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కలిపిండి అప్పారావు, గ్రామ పెద్దలు మరడని నాగబాబు, సంపంగి సింహాచలం, మరడని కోటేశ్వరరావు, గిన్నిపల్లి రామారావు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవితకు కృషి చేస్తున్న ప్రభుత్వం



మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ లో కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 5 :** విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. వీరభద్రపురంలోని టౌన్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించామని, వీటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రభుత్వ పాఠశాలల్లోనూ హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, ఇంటి దగ్గర విద్యార్థి ప్రవర్తన, విద్యార్థుల అభిరుచులు తదితర సమాచారాన్ని పంచుకునేందుకు ఈ ఆత్మీయ సమావేశం దోహదం చేస్తుందన్నారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నారు. . అనంతరం మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.సూరిబాబు., విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్-టీచర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతగా మెలగాలి-ఎస్పీ నరసింహ కిషోర్

**కొవ్వూరు, పెన్ పవర్, డిసెంబర్ 5:**
తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు రూరల్ ఐ.పంగిడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం(మెగా పీటీఎం 3.0)లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను ఎలా నేర్చుకోవాలి, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఏవిధంగా గౌరవించాలి, సమాజం పట్ల ఎలా భాద్యతగా మెలగాలి అని వివరించినారు. తల్లిదండ్రులు పిల్లల కలలు సాకారం చేయాలంటే వారి ప్రతిభను నిరంతరం గమనిస్తూ ఉండాలని, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సైతం విద్యార్థిలో లోపం ఎక్కడ ఉందో గమనించి వెంటనే లోపాలను సరిచేయాలని, చదువుతో పాటు ఆటలు, పాటలు కూడా ఉండాలని, పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుకోవాలని సూచించారు.
పిల్లల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందింపజేసి, తద్వారా వారిలో



మానసిక వికాసంతో పాటు విద్యార్థుల అభిరుచులకనుగుణంగా వారికి తోడ్పాటు అందించే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మధ్య అనుసంధానం కోసం ఈ మెగా పీటీఎం 3.0 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.

# గోరక్షణ పేట బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:** ప్రజాధనం దుర్వినియోగం కాకూడదన్నదే కూటమి గోరక్షణ పేట ప్రభుత్వ ధ్యేయమని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. నగర అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసమేనని ఆయన స్పష్టం చేసారు. స్థానిక 7వ డివిజన్లో రూ. 30 లక్షలతో చేపట్టనున్నబిటి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ బైపాస్ రోడ్డు, గోరక్షణ పేట, శీలంనూకరాజు రోడ్డు మీదుగా షెల్టాన్ హెూటల్ వైపు పెట్రోలు బంకువరకూ గల డ్రైన్ ముఖ్యమైనదన్నారు. రోడ్డు వేయడం వలన ట్రాఫిక్ మళ్ళింపు ఉంటుందని, సహకరించాలని ఎమ్మెల్యే వాసు కోరారు. ఏవి అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్ నుంచి ఎస్పీ ఆఫీసు వరకు, క్వారీ సెంటర్ నుంచి లాలాచెరువు వెళ్లే రోడ్డు, 12వ వార్డు సోమాలమ్మ టెంపులు రోడ్డు, టిటిడి కల్యాణ మండపం రోడ్డు గుంతలు పూడ్చే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో బాలికలకు దోమ తెరలు పంపిణి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 5 :** రూరల్ నియోజకవర్గంలోని గిరిజన, బిసి, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా 200 దోమ తెరలను పంపిణీ చేయడం జరిగిందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.శుక్రవారం స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో ఫైర్ స్టేషన్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా బొమ్మూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో 50మంది బాలికలకు దోమ తెరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ, వసతి గృహాల్లో వసతి, భోజనం, ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన సదుపాయాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు. విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్ మాట్లాడుతూ మండల పరిధిలోని స్త్రీ-శిశు సంక్షేమ శాఖ నిధులను సమర్థవంతంగా వినియోగించి బిసి విద్యార్థులకు 100, గిరిజన విద్యార్థులకు 50, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు 50 దోమ తెరలను అందజేస్తున్నట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు వంటసామాగ్రి అవసరాన్ని గుర్తించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి తన స్వంత నిధుల ద్వారా రూ.10,000 విలువైన డబరా గిన్నెలను విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, తహసీల్దార్ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో సాయినాథుని విగ్రహం నుండి విభూదితో కూడిన గంగాజలం.

-భారీగా తరలివస్తున్న భక్తులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 5:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఏనుగు జోగారావు ఇంట్లో గత ఐదు వారాలుగా దేవుని మందిరంలో గల శిరిడి సాయి విగ్రహం నుండి విభూది తో కూడిన గంగాజలం రావడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.
8 సంవత్సరముల క్రితం ఏనుగు వెంకటలక్ష్మి స్నేహితురాలు శిరిడీ నుంచి తీసుకువచ్చిన సాయిబాబా విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది. ఆ విగ్రహాన్ని శిరిడీసాయి ప్రసాదంగా భావించి, తన ఇంట్లోని దేవుని మందిరంలో పెట్టి నిత్యం ధూప దీప నైవేద్యములతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. గత కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిత్య పూజలు నిర్వహిస్తున్న సందర్భంలో సాయిబాబా విగ్రహం నుండి జల ప్రవాహం రావడానికి గమనించిన వెంకటలక్ష్మి ఆనందోత్సాహాల మధ్య తమ బంధువులకు, స్నేహితులకు తెలియజేయడంతో ప్రతినిత్యం ఎంతోమంది భక్తులు వెంకటలక్ష్మి నివాసానికి చేరుకుని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలో గల సత్యసాయి సేవా సమితి వారికి విషయాన్ని తెలియజేశారు. దీంతో సమాజ సభ్యులు అక్కడకు చేరుకుని స్వామి వారి విగ్రహం నుండి జల ప్రవాహాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికి సాయిబాబా వారి మహత్యంగా భావించి సాయి నామ సంకీర్తనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదే విధంగా గతంలో కొన్నిచోట్ల జరిగిందని,ఈ సందర్భంగా సాయి సమాజ సభ్యులు తెలిపారు. సత్యసాయి సమాజ కన్వీనర్ ఒబ్బిలి శెట్టి బద్రి, కుమారి, బోనం శ్రీనివాసరావు, బ్రహ్మ లింగం, కొత్త నూకరత్నం, మణి కుమారి, తదితర సమాజ సభ్యులు ఈ సాయి నామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్కు అంతరాయం కలిగితే కఠిన చర్యలు

- గంగవరం ఎస్ఐ వెంకటేష్




**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 5:** ప్రధాన రహదారుల్లో ధాన్యం ఆరబెట్టడం వరి కుప్పలు వేయడం ఏ ఇతర అడ్డంకులు వంటి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని గంగవరం ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నెల్లిపూడి పాత రామవరం గ్రామాలకు చెందిన పలువురు రైతులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణ లో భాగంగా గంగవరం కొత్తపల్లి ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని వరికుప్పలు వేయడం వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో ప్రధాన రహదారి పై అడ్డంకులు కలిగించవద్దని నోటీసులను జారీ చేయడం జరిగిందని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు తక్షణమే రహదారిపై ఆరబెట్టిన ధాన్యం ను తొలగించాలని సూచించారు.

# గాడితప్పిన గోడిలంక పీహెచ్‌సీ..!

* స్థానిక ఉద్యోగుల పెత్తనంతో ఇబ్బందులు పాలు..?
* పనిచేయరు.. చేసేవాళ్లను చేయనీయరన్న చందంగా రాజకీయాలు..
* పడకేస్తున్న ప్రజారోగ్యం..




**అల్లవరం,పెన్ పవర్, నవంబర్ 05:**ఒకప్పుడు సమర్ధవంతమైన వైద్యసేవలలో కళకళలాడే గోడిలంక పీహెచ్‌సీ పూర్తిగా గాడితప్పింది.. అంకిత భావంతో పనిచేద్దామని అనుకుంటున్నవారికి స్థానికత పేరుతో పెత్తనం చేస్తున్న కొంతమంది తప్పుడు ఫిర్యాదులతో మొత్తం అభాసుపాలవుతోంది... ఈనేపథ్యంలోనే ఇటీవలే ఈ పీహెచ్‌సీకు కొత్తగా వచ్చిన వైద్యుడిపై కొంత మంది రెచ్చగొట్టి తప్పుడు ఫిర్యాదు చేయడంతో ఈ పీహెచ్‌సీ మరింత రచ్చకెక్కింది.. వినిత్రం ఏంటంటే ఉన్నతాధికారులు పీహెచ్‌సీలో అసలు సమస్య ఎక్కడుందో నిగ్గు తేల్చి అసలు విలికెంట్లుపై చర్యలు తీసుకోవాల్సింది పోయి కష్టపడి పనిచేస్తున్నవారినే లక్ష్యంగా పెట్టుకోవడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

అసలు సమస్య ఎక్కడంటే...

గోడిలంక పీహెచ్‌సీకు ఇటీవలే కొత్తగా అదనపు వైద్యాధికారిని నియమించింది.. కొంత మంది స్థానిక ఉద్యోగులు ఆడిందే ఆటగా సాగిన క్రమంలో ఆ వైద్యాధికారి ప్రతీ విషయంలోనూ ప్రశ్నించడం, కాలం చెల్లిన మందులు ఇంకా వారి వద్దనే ఉంచడం, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంపై ప్రశ్నించిన క్రమంలో కక్షకట్టి తమను వేధిస్తున్నాడంటూ కొందరిని రెచ్చగొట్టి అతనిపై తప్పుడు ఫిర్యాదులు చేయించినట్లు తెలుస్తోంది.. ఇటీవలే ఆసుపత్రిని పరిశీలించిన సీపీఎం, వీసీకే పార్టీ నేతలకు ఇదే అవగతం అయినట్లు సమాచారం. ఈక్రమంలోనే వారిపైనా చిందులేసిన స్థానికుడైన ఓ ఉద్యోగి ఈ తంతుపై కథనాలు రాసిన పత్రికా విలేఖరులను కూడా దూషిస్తూ వ్యాఖ్యలు చేయడం కనిపించింది.. మొత్తం మీద గోడిలంక పీహెచ్‌సీలో రాజకీయం రచ్చకెక్కుతోన్న పరిస్థితిలో అసలు లక్ష్యమైన ప్రజా ఆరోగ్య సేవలు నీరుగారుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి..

కాయకల్పలో దిగువకు పడిపోయిన గోడిలంక పీహెచ్‌సీ స్కోరు..

ఇటీవలే కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా గోడిలంక పీహెచ్‌సీని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ ఆఫీసర్ టీకే శ్రీనివాస్ పరిశీలించారు. కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా ఉండాల్సిన పరిస్థితులకు అనుగుణంగా ఒక్కటంటే ఒక్క విభాగాల్లో లేకపోవడంతో మొత్తం దిగువ స్థాయికి పడిపోయినట్లు తెలిసింది. ఆసుపత్రి అపరిశుభ్ర వాతావరణంలో ఉండగా బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని తేలింది.. ఆసుపత్రిలోపల ఇనోక్షన్ కంట్రోల్ స్టాండర్డ్స్ మరీ దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది.. ఆసుపత్రి ప్రాంగణంలో హెర్బల్ గార్డెన్ ఉండాల్సి ఉండగా పిచ్చిమొక్కలుతో నిండిపోయింది.. ఇలా ఆసుపత్రి నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా మారడంతో చెక్ లిస్ట్ మొత్తం అన్ని విభాగాల్లోనూ ఆసుపత్రి స్కోర్ జీరో స్థాయికి పడిపోయి ప్రోత్సాహకంగా రావాల్సిన రూ.లక్ష దూరమయ్యింది.. పక్కనే ఉన్న బెండమూర్లంక పీహెచ్‌సీ ఇదే ప్రోగ్రాంలో మంచి స్కోరును సాధించడం కనిపించింది.. దీనిపై డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ ఆఫీసర్ టీకే శ్రీనివాస్ కాయకల్పలో గోడిలంక పీహెచ్‌సీ స్కోర్ పడిపోయి ప్రోత్సాహకం దూరమైనట్లు తెలిపారు. ఇలా మొత్తం మీద గోడిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఇలా మారడంతో స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.. ఉన్నతాధికారులు ఇప్పటికైనా దీనిపై దృష్టిపెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు..

## కాకినాడలో మెగా పిటీఎం -3.౦ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం: కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ/కాకినాడ రూరల్, పెన్ పవర్,డిసెంబర్ 05:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటీఎం%-%3.0 సమావేశాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహద పడుతున్నాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన ఇంద్రపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల, కాకినాడ పట్టణంలోని శ్రీనగర్ బాలికల మున్సిపల్ పాఠశాలలో జరుగుతున్నతల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలకు అకస్మాత్తుగా హాజరై నిర్వహణను పరిశీలించారు.పాఠశాల వసతులు,విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య జరిగిన చర్చలపై ప్రధానోపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పరిశుభ్రతను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, విద్యారంగాన్ని బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా వరుసగా మూడోసారి మెగా పిటీఎం నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లి దండ్రులు – ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం,ఆరోగ్యం,అభిరుచులు, అలవాట్లు వంటి అంశాలను సమగ్రంగా అర్థం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాయని చెప్పారు.కొంతమంది విద్యార్థులు చెడు సహవాసాలు, మత్తు పదార్థాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,ప్రణాళికతో చదువుకోవాలని,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం లో ఇంద్రపాలెం జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.బజాక్,శ్రీనగర్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యలక్ష్మి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఎ. గోవిందరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.మెగా పిటీఎం 3.0పై తల్లిదండ్రులు, విద్యార్థుల స్పందనలు. 1."పిల్లల పట్ల తల్లిదండ్రుల %-%ఉపాధ్యాయుల్లో బాధ్యత పెరిగింది"జి. విజయరావు,దుమ్ములపేట7వ తరగతి చదువుతున్న తన కుమార్తె గురించి ఇప్పటివరకు పాఠశాల వివరాలు తెలుసుకోలేకపోయానని,కానీ మెగా పిటీఎం సమావేశాల ద్వారా పిల్లల చదువు,ప్రవర్తన,పాఠశాల వసతులు అర్థమవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశాలు ప్రతి సంవత్సరం జరగాలని సూచించారు.2. "ప్రణాళిక ప్రకారం చదవడం అలవడింది"తలారి సాయి వెంకటరత్న,10వ తరగతిమెగా పిటీఎం సమావేశాల అనంతరం లక్ష్యంతో, ప్రణాళికతో చదువుకోవడం అలవడడంతో ధైర్యం పెరిగిందని, ఉపాధ్యాయులు తమ మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని బోధిస్తున్నారని తెలిపారు. తనతోపాటు స్నేహితుల్లో కూడా మంచి మార్పు వచ్చిందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!



**కాకినాడ రూరల్ పెన్ పవర్, డిసెంబర్ 5:** ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతోంది అని ఆయన కార్యాలయం ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన 33వ వారపు ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీగా హాజరై రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం, రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది వెంటనే స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించగా, వాటి పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు లక్ష్మణ మూర్తి తెలిపారు. మొత్తం 20 అర్జీలు అందగా, అందులో 7 అర్జీలపై వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.కాకినాడ జిల్లా సమస్యలను రాజ్యసభలో ప్రస్తావిస్తూ, ప్రజల తరఫున పోరాడుతున్నందుకు సానా సతీష్ బాబుకు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, కొండబాబు, కామెడీ దశరథ్, డిఆర్సిని సభ్యులు ముత్యాల అనిల్, ఐటీడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి.

* మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 05:**విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మానసిక ఒత్తిడిని జయించాలని మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష అన్నారు.శు క్రవారం మండల పరిధిలోని 18 గ్రామాల్లోని పాఠశాలల నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 3.0 నిర్వహించారు. ముఖ్యంగా కొత్తూరు సెంటర్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధంగా కావాలన్నారు. తగినంత నిద్రపోయి మంచి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారని అన్నారు. విద్య పైనే దృష్టి కేంద్రీకరించాలని కోరారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ రాజు, ఎస్ లావణ్య కుమార్ రాజా,ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు,చల్లా బాబి,నలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్,తాడి శ్రీనివాసరెడ్డి,(బట్టి శ్రీను),గోదవర్తి బాబి,నామాల సూరిబాబు, మేడపాటి, రామారెడ్డి, సంగిత సుభాష్, కొత్తపల్లి నగేష్,కేతా రాంబాబు,కాలా జయరాజ్,కాలా ప్రసాద్, ఎంఈవో లు బి అప్పాజీ 1, ఎన్ రావు 2 , విద్యాకమిటీ చైర్మన్ లు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విలేఖరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి..



డీఎం అండ్ హెచ్‌వో కు ఫిర్యాదు చేసిన అల్లవరం ప్రెస్‌క్లబ్ సభ్యులు.

**అల్లవరం,పెన్ పవర్, నవంబర్ 05:**అల్లవరం మండలం గోడిలంక పీహెచ్‌సీ నిర్వహణకు సంబంధించి కాయకల్ప ప్రోగ్రాంలో అట్టడుగు స్థాయికి పడిపోయిందని దిశ పత్రికలో వచ్చిన కథనంపై ఆ పీహెచ్‌సీలో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సాపే సత్యనారాయణ అనే వ్యక్తి ఆ పత్రిక విలేఖరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై డీఎం అండ్ హెచ్‌వో సీహెచ్ దుర్గారావు దొరకు విలేఖరులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై సంబంధిత విలేఖరితోపాటు అల్లవరం మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్‌వో ను కోరారు. గోడిలంక పీహెచ్‌సీలో ఇటీవలే నిర్వహించిన కాయకల్ప ప్రోగ్రాంలో స్కోరు పడిపోయి అట్టడుగుస్థాయికి పడిపోయిందని దిశ పత్రికలో వచ్చిన కథనంతోపాటు ఇదే పీహెచ్‌సీలో కొత్తగా వచ్చిన వైద్యునిపై ఎప్పటినుంచో పాతుకుపోయిన కొంత మంది సిబ్బంది తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారన్న విషయంపై ప్రజాసంఘాల నేతలు నిజనిర్ధారణ వెళ్లిన క్రమంలో సూపర్ వైజర్ సత్యనారాయణ వార్త రాసిన విలేఖరిని ఎవడ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.. దీనిపై సీపీఎం నాయకుడు కారెం వెంకటేశ్వరరావు, వీసీకే పార్టీ నాయకుడు శెట్టిబత్తుల తులసీరావు తీవ్ర అభ్యంతరం చెప్పి వారిస్తున్నప్పటికీ సదరు ఉద్యోగి తన బాధ్యత మరచి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను డీఎం అండ్ హెచ్‌వో కు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు సూపర్ వైజర్ సత్యనారాయణ కొత్తగా వచ్చిన డాక్టర్‌ను, కొంత మంది ఏఎన్ఎం లను కూడా వేధిస్తున్నట్లు కొంత మంది తమ వద్ద వాపోతున్నారని దీనిపై కూడా విచారణ చేపట్టాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.సుధీర్, అల్లవరం ప్రెస్ క్లబ్ సభ్యులు గంటా అరుణ్‌బాబు, కట్టా మురళి, దంగేటి శ్రీనివాస్, ఎం. శ్రీమూర్తులు, కె.రాజేంద్ర తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## మెగా పేరెంట్స్ మీట్ -విద్యార్థుల వ్యక్తిత్వ వికాసమే లక్ష్యం



**రామచంద్రపురం, పెన్ పవర్,డిసెంబర్ 5:**విద్యార్థులు చదువుతో పాటు విలువలను అలవర్చుకోవాలని, దురలవాట్లకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఆర్డీవో అఖిల మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని చెప్పారు.వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆధునిక యుగంలో సోషల్ మీడియా, చెడు సహవాసం వల్ల విద్యార్థులు తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మొదటిసారిగా భారీ స్థాయి పిటిఎం సమావేశాలు నిర్వహించడం విద్యా వ్యవస్థలో కీలకమైన సంస్కరణ అని అన్నారు.జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో పలు మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు విద్యార్థుల ప్రవర్తనపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని అన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ మీట్ ద్వారా పాఠశాల – తల్లిదండ్రుల సమన్వయం పెరిగి విద్యార్థుల ఫలితాలు మెరుగుపడతా యని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి. వీరాఘవరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఒ వరలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ,పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

**కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 5:**కాజులూరు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్‌లు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భవితా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి మండల తహసీల్దార్ జి.ఆర్. రాగూర్, ఎంపీడీవో జే రాంబాబు,ఏఓ పద్మ, ఈవోపీఆర్డీ ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల విద్యాశాఖ డికారి–2 జాన్‌అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ –2 జాన్ మాట్లాడు తూ భవితా సిబ్బంది సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మండల పరిషత్ పద్మ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ముందుగానే అవసరమైన సదుపాయాలు కల్పించి, వారిని ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. తహసీల్దార్ రాగూర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఇలాంటి పిల్లలకు అండగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐ ఈఆర్ టి లు జయప్రకాశ్, శివ ఒంపోలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంతే కాకుండా మండల పరిధిలోని ఒంటి తాడి, శీలలంక, కాజులూరు, పెనుమళ్ల, గొల్లపాలెం, శలపాక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈఓలు , జాన్, హెచ్ఎంలు, సర్పంచులు, కూటమి నేతల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే సమావేశాలు నిర్వహించారు. గొల్లపాలెం హై స్కూల్లో హెచ్ఎం సుశీల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, శీలలంక సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్‌లు జరిగాయి.ప్రైవేట్ పాఠశాలలైన కాజులూరు, గొల్లపాలెం కాకతీయ, నవోదయ, విద్యార్థినికేతన్, వినాయక పాఠశాలలో కూడా పేరెంట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కాజులూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను విద్యార్థులకు స్టేషనరీ సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమాల్లో పీఏటీ సునీల్ కుమార్, అంగర కృష్ణ, నక్క శ్రీను, అత్తిలి వెంకటరమణ, తాడి రామారెడ్డి, వనమాడి శీను, దాసరి బాబులు, కోక హరి, మాతా నాగరాజు, అంగర శీను, నల్లం నాగేశ్వరరావు, బుర్రె సంజయ్ కుమార్, బుర్రె శివ, పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి : ఏఐటీయూసీ



**కాకినాడ/గొల్లప్రోలు, పెన్ పవర్,డిసెంబర్ 04 :** ఇంజనీర్స్, బిల్డర్స్ చెల్లిస్తున్న లేబర్ సెస్ నిధులను భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని, పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మిక కుటుంబా లకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని ఏపీ బిల్డింగ్ %ఆ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు కాకినాడ జిల్లాలో డిసెంబర్ 12న జరగనున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సదస్సుకు సంబంధించి గొల్లప్రోలులో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, లేబర్ సెస్ నిధులు కోట్లు ఉన్నప్పటికీ కార్మికులకు పథకాలు అమలులో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల హక్కులపై అవగాహన పెంచేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో అనిశెట్టి సూరకాజు, నమ్మి బాలకృష్ణ, గంగబాబు, రత్నాజీ, వరప్రసాద్, వీరబాబు, సత్తిబాబు, శీను, సూరకాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు




**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 5:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అమిగోస్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ సభ్యులచే సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, సివిల్ సర్వీసుల్లోనైనా, ఉద్యోగమైనా అయినా స్థిరపడేందుకు కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు, అమిగోస్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ సి.హెచ్. గణేష్ విద్యార్థుల లక్ష్య సాధనలో సమయపాలన కీలకమని పేర్కొన్నారు. సివిల్ సర్వీసుల్లోని సర్వీసులు, సిలబస్, చదవాల్సిన పుస్తకాల ప్రాధాన్యతతో పాటు జనరల్ స్టడీస్, కోర్ సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించు కోవడం అవసరమని సూచించారు.అకాడమీ సీనియర్ మేనేజర్ వై.భాస్కరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ప్రతిరోజూ పత్రికలు, అకాడమీ మెటీరియల్ చదవాలని సూచించారు. అమిగోస్ అకాడమీ నిర్వహిస్తున్న కోర్సుల వివరాలుతెలియజేశారు.సదస్సును నిర్వహించినందుకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణరెడ్డి ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సివిల్ సర్వీసులకు ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి: ఎమ్మెల్యే వంతం నానాజీ



కరపలో మెగా పేరేంట్స్ టీచర్ మీట్, ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహణ

**కరప, పెన్ పవర్, డిసెంబర్ 5:** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే వంతం నానాజీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరేంట్స్ టీచర్ మీట్ (పీటీఎం)లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత వైసీపీ పాలనలో అస్తవ్యస్తమైన విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం పలు సంస్కరణలను తీసుకువచ్చిందని నానాజీ పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం మెరుగైన బోధనతో పాటు పోషకాహారాన్ని అందించే దిశగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. ?ఈ సందర్భంగా, ఎమ్మెల్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థుల ప్రగతిపై సమీక్షించారు. అనంతరం, పోటీ పరీక్షలు, ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా బహుమతులు, నగదు ప్రోత్సాహకాలు, సైకిళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. విద్యార్థులు వివిధ అంశాలను స్పృశిస్తూ ప్రదర్శించిన ఎగ్జిబిషన్ను ఆయన వీక్షించి అభినందించారు. అలాగే, స్థానిక భవిత కేంద్రంలో ఐఈఆర్టీ కె. స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో కూడా ఎమ్మెల్యే వంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలతో ఆటపాటలాడి, ఆయా అంశాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, చేయూత స్వచ్ఛంద సంస్థ అందించిన ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ఎమ్మెల్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోనూ మెగా పీటీఎం కార్యక్రమాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు చిక్కాల రామచంద్రరావు, పెంకే శ్రీనివాసబాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, రంబాల వెంకటేశ్వరరావు, దేవు వెంకన్న, మామిడాల వెంకటేష్, పబ్బినీడి వెంకటకృష్ణ, బండారు మురళి, ముద్రగడ రమేష్, భోగిరెడ్డి కొండబాబు, గంగాధర్, యాళ్ల పండు, ఎంఈవోలు కొప్పుల బులికృష్ణవేణి, సత్యనారాయణ, ఆత్మ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్, హెచ్ఎం రాజరాజేశ్వరి, ఎంపిడివో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కేసులో నిందితుడికి కఠిన కారాగార శిక్ష

- రూ.5 వేలు జరిమానా విధించిన విశాఖ 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 5** : స్థానిక అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో వెలుగులోకి వచ్చిన గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడైన రిజేష్కి 3 సంవత్సరాలు 9 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల సాధారణ జైలు శిక్షను విధించాలని విశాఖపట్నం 1వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకటనారాయణ తీర్పు వెల్లడించారు.

నిందితుడి వివరాల్లోకి వెళితే రిజేష్ (29)

చెరువిలపూతం వీడు, కోఖైల్ గ్రామం, పరవూర్ పోర్టు మండలం, కొల్లం జిల్లా, కేరళ. 2022 మార్చి 24వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో నర్సీపట్నం రూరల్ ఎస్సై ఎస్. రమేష్కు వచ్చిన పక్కా సమాచారంపై, గురందరపాలెం%-%దరినగరం ప్రాంతంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో నర్సీపట్నం దిశ నుండి వస్తున్న ఇద్దరు అనుమానితులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, ఒకరిని పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. మరొకరు అక్కడి నుండి తప్పించుకున్నారు. పట్టుబడిన వ్యక్తి చేతబట్టిన బ్యాగును పరిశీలించగా అందులో 4 కిలోల గంజాయి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. అనంతరం పంచనామా నిర్వహించి అతన్ని అరెస్ట్ చేశారు.

దర్యాప్తులో బయటపడిన వివరాలు..

దర్యాప్తు అధికారులు తెలిపిన మేరకు, రిజేష్ చింతపల్లి ఏజెన్సీ ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి సేకరించి, అధిక ధరలకు విక్రయించేందుకు రవాణా చేస్తున్నట్లు తేలింది. ఈ కేసులో అప్పటి నర్సీపట్నం రూరల్ ఎస్సై ఎం.రామారావు సమగ్ర దర్యాప్తు జరిపి, కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావు బలమైన వాదనలు వినిపించగా సాక్ష్యాధారాల ఆధారంగా కోర్టు నిందితుడికి శిక్ష ఖరారు చేసింది.


పోలీసుల కృషిని అభినందించిన జిల్లా ఎస్పీ..

ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కోర్టు తీర్పును పోలీసుల కఠిన కృషికి నిదర్శనంగా అభివర్ణించారు. కేసు దర్యాప్తులో పాల్గొన్న ఎస్సై ఎం.రామారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, నర్సీపట్నం రూరల్ పోలీస్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ను ఆయన అభినందించారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా మెగా పిటిఎం 3.0 కార్యక్రమం.

- విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే మా ధ్యయం..
- గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డి లక్ష్మణరావు.

**గుమ్మలక్ష్మీపురం,కొమరాడ నవంబర్ 05.పెన్ పవర్.**



కొమరాడ మండల కేంద్రం లో గల స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర,కళాశాలలో మెగా పేరెంట్స్%ఽ%టీచర్స్ ఆత్మీయ సమావేశ వేడుకలు ప్రధానోపాధ్యాయులు,డి లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.తల్లిదండ్రులతో పాఠశాల అనుబంధం గతంలో కంటే ఇప్పుడు పెరిగిందని పాఠశాలకు సంబంధించి ప్రతి కార్యక్రమంలో తల్లిదండ్రులు మాపై ఉన్న నమ్మకంతో ప్రోత్సహిస్తు పాల్గొనడం జరుగుతుందన్నారు.మా పాఠశాలలో విద్యార్థులు ల్యాబ్ లో తయారుచేసిటువంటి సైన్స్ ప్రాజెక్ట్,మరియు డ్రాయింగ్స్,విద్యార్థులకు ఎంతో గుర్తింపును తెస్తాయని అంతేకాక క్రీడ ల్లో కూడ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతున్నామని, తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్ది ప్రయోజకులు చేయడమే మా ధ్యాయమని అలాగే పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వందరోజుల ప్రణాళికను అమలు చేస్తూ వారిని పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు అన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్నటువంటి ల్యాబ్ లో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలను తల్లిదండ్రుల చూసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ ఎం.అశ్విని,సర్పంచ్ ఎస్.గంగమ్మ,ఎస్ఎంసి చైర్మన్.పి కిరణ్ కుమార్,ఎంఈఓ 2.చిన్న తిరుపతి,కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త లక్ష్యాలు సాధించే దిశగా పిటీఎం లు ఉండాలి



ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 05.** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాధనాన్ని వెచ్చించి నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లు కొత్త లక్ష్యాలను సాధించే దిశగా ఉండాలే తప్ప తూతూ మంత్రంగా సాగితే ప్రయోజనం ఉండదని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. పాడేరు ప్రభుత్వ హై స్కూల్లో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ దినేష్ కుమార్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పేరెంట్స్ మీటింగ్ పాఠశాలల్లో నిర్వహించడం కొత్త ఏమీ కాదని ఎప్పటి నుంచో వస్తున్న సాంప్రదాయమని చెప్పారు. అయితే విద్యావ్యవస్థలో మార్పులు కోసం నాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, సాంకేతికతను అందుపుచ్చుకునేందుకు అనేక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం కూడా కొత్త మార్పులు తీసుకొచ్చేందుకు ఈ సమావేశాలని చెబుతున్నాయని కానీ ఆ దిశగా మార్పులు జరగకపోతే ప్రజాధనం వృధా అవుతుందే తప్ప ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ల వల్ల ఉపయోగముండదన్నారు. ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు ఆర్భాటాలకు తావనివ్వకుండా ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రచారానికి తావు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెబుతున్న సరే ప్రచార ఆర్భాటాలే తప్ప కొత్తగా సాధించిందేమిటన్నది ప్రభుత్వం ఇప్పటివరకు మూడు మీటింగ్లు అయిన ఎక్కడా వెల్లడించలేదని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థుల మరణాలు జరుగుతున్న వాటి గురించి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వాటి గురించి గానీ విద్యా ప్రమాణాల పెంపు గురించి గానీ పట్టించుకోకుండా ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వల్ల ఉపయోగం ఏంటని ఆమె నిలదీసే ప్రయత్నం చేశారు. అందుకే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగిందంటే ఆ పాఠశాలలో ఉన్నటువంటి లోపాలను చర్చించుకొని భవిష్యత్తులో వాటిని సరిదిద్దుకునే దిశగా ఇలాంటి పిటిఎంలు జరగాలని చెప్పారు. తప్పు జరిగినప్పుడు ప్రభుత్వాలు దానికి బాధ్యత వహించకుండా తప్పించుకునే ప్రయత్నం చేయొద్దని ఇటీవల గిరిజన ప్రాంతంలో విద్యార్థుల మరణాల పట్ల ప్రభుత్వం ఆ ధోరణినే ప్రదర్శించిందన్నారు. ఇకనైనా పిటీఎంలు కొత్త లక్ష్యాలు సాధన దిశగా జరగాలని ఆమె సూచించారు.

## "పిల్లలపై ప్రేమతోనే మార్పు" కేజీబీవీ మెగా పిటీఎంలో ఎస్సై సురేష్ సందేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మెగా పిటీఎం 3.0 కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ఎప్పుడూ స్నేహపూర్వకంగా చూడాలని, "నేను తండ్రిని%ా%" నేను తల్లిని%ా%" అనే భావంతో పిల్లలపై అసమాయిషి చేయకూడదని సూచించారు. పిల్లలు తెలిసి తెలియక తప్పులు చేసినపుడు ప్రేమగా మాట్లాడి, వారి లోపాలను సరిదిద్దేలా మార్గనిర్దేశం చేయాలని అన్నారు. తల్లిదండ్రులు ప్రేమగా మాట్లాడితే పిల్లలు తప్పుడు మార్గాల్లోకి వెళ్లే అవకాశం ఉండదని సూచించారు.పిల్లలకు తమ తల్లిదండ్రులేగొప్ప అన్నా భావన కలిగేలా తీరు మార్చాలని, గత తరం%-%ఇప్పటి తరాల మధ్య ఉన్న వ్యత్యాసాలను అర్థం చేసుకుని పిల్లలతో వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పిల్లలు చదువుకుంటూ భవిష్యత్తులో స్థిరపడేలా ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే పిల్లల ఆసక్తి, ప్రతిభకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా ఆయన పేర్కొన్నారు.పిల్లలను తరచూ దూషిస్తే మొండితనం పెరిగే ప్రమాదం ఉన్నందున, వారు తప్పు చేసినప్పుడు శాంతంగా, వివరించి చెప్పాలని అభిప్రాయపడ్డారు. బాల్యవివాహాలను అరికట్టాలని, బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ చిన్నబ్బాయి, పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్బూరు ఏకలవ్యలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

- ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి విద్యాభివృద్ధికి చేయాలి.
- ఏకలవ్యలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తాను.
- స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు.
- మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.
- మండలంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలురు-1, చోట ముక్కిపుట్టు, చిన్న తమింగులలో ఘనంగా మెగాపిటిఎమ్ నిర్వహణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 05.** మండలంలో గల జోలపుట్టు పంచాయితీ లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మెగా పిటిఎం3.%శీ% సమావేశం ఉపాధ్యాయురాలు శ్రావణి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. మొదటగా పాఠశాల వెల్కమ్ డెస్క్ దగ్గర విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా స్వాగతించారు. తల్లిదండ్రులను తరగతి గదిలోనికి తీసుకుని వెళ్లి సౌకర్యవంతంగా కూర్చోబెట్టి వారి పిల్లల ప్రోగ్రెస్ ను పరిశీలించారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల ప్రగతిపై చర్చించి సమ్మేటివ్, ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కుల ఆధారంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుచుటకు ఓ ప్రణాళిక ఏర్పాటు చేసి అందులో తల్లిదండ్రులకు భాగస్వాములుగా చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలను సాధించాలని, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో తల్లిదండ్రుల సూచనలు తీసుకోవాలన్నారు. విద్య పురోగతిపై సమీక్షించి విద్యార్థుల అభ్యసనలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లబ్బూరు ఏకలవ్యలో నీటి సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని ఎంఈఓ హామీ ఇచ్చారు. అదేవిధంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ సెంటర్ లబ్బూరు ఏకలవ్యలోనే ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు చూడాలని, పాఠశాల పట్ల బాధ్యత కలిగి ఉండాలని పేరెంట్స్ కు సూచించారు. రాష్ట్ర జాతీయస్థాయిలో స్పోర్ట్స్ ఈవెంట్స్ లో మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు. ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పాఠశాలలో ఉన్న సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ప్రతి సమస్య త్వరలోనే పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు.

అదేవిధంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలురు-1 మెగా పిటిఎం ఘనంగా జరిగాయి. సమావేశంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సిడిపిఓ విమల కుమారి పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత చదువులు చదివి సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. అలాగే మండలంలోగల చోట ముక్కిపుట్టు పాఠశాలలో మెగా పిటిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సమావేశంలో ఏనుగు రాయి సర్పంచ్ సరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు సక్రమంగా బడికి వచ్చి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని జర్రెల పంచాయతీ, చిన్నతమింగుల జీపీఎస్ పాఠశాలలో జరిగిన మెగా పిటిఎంలో వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు మంచి నడవడిక అలవర్చుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని, భవిష్యత్తు నేటి బాలలపై ఆధారపడి ఉందని అన్నారు. ప్రతి పేరెంట్స్ పాఠశాల పట్ల బాధ్యత కలిగి పాఠశాలలో విద్యాభివృద్ధికి నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజా, ఎస్ఎంసి చైర్మన్ రామదాసు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మురళి, ఉపాధ్యాయులు మాలిక్, జ్యోతి, కుమారస్వామి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లంబసింగి ఘాటి రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం



గాయపడ్డ యువకుడు.

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 05 :-** చింతపల్లి మండలం లంబసింగి ఘాటిరోడ్ మార్గంలోశుక్రవారం ఉదయం జరిగిన ఘటనలో జి. మాడుగుల మండలం వేమరాజు కోడపల్లి (చవదివీధి) గ్రామానికి చెందిన కిముడు దావీదు రాజు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాథమిక సమాచారం ప్రకారం దావీదు రాజు తన భార్య బోనంగి వెంకటలక్ష్మి (వాణి) స్వగ్రామం డౌనూరు నుండి చింతపల్లివైపుద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా, రావి మామపాకాల మధ్య ఉన్న అతి ప్రమాదకర మలుపు వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాద తీవ్రతకు అనుగుణంగా తల, చేతులకు గంభీర గాయాలు కావడంతో అతని పరిస్థితి ఆందోళనకరంగా మారింది. అదే సమయంలో నర్సీపట్నం వైపు వెళ్తున్న చింతపల్లి ఎస్సై వి. వెంకటేశ్వరరావు ప్రమాదాన్ని గమనించి వెంటనే సహాయం అందించారు. క్షతగాత్రుడిని లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబులెన్స్లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు అతని ఆరోగ్య స్థితి గంభీరంగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవలి కాలంలో ఈ ఘాట్ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. కేవలం నిన్నే (గురువారం) అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని నర్సీపట్నం ఆసుపత్రికి తరలిస్తుండగా, ఆటో అదుపుతప్పి 30 అడుగుల లోయలో పడిపోవడంతో గిరిజన మహిళ కిలో సీతమ్మ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ప్రజలు మరచిపోకముందే మరో ప్రమాదం చోటుచేసుకోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. స్థానికుల మాటల్లో రోడ్డుపై ఏర్పడిన లోతైన గుంతలు, స్లిప్పరీ వంపులు, రాత్రివేళ హెచ్చరిక బోర్డుల లేమి, అతి సన్నని మలుపులు ప్రమాదాలకు కారణమని చెబుతున్నారు. ఈ ప్రమాదంపై ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.